ప్రజాశక్తి

Vol. 2, no. 15

(Apr. 21, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 15

(Apr. 21, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు : 0-2-0 PRAJASAKTI Regd. No. M. 4486

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీలో భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 21-4-43 బెజవాడ | సంచిక 15

బట్టల కరువు
అధికారుల అసమర్థత

1941—42 వ సంవత్సరంలో మనదేశం లోని బట్టల పరిశ్రమ 450 కోట్ల గజాల బట్టను వుత్పత్తి చేసింది. మరుసటి సంవత్సరం 1942-43 లో 400 కోట్ల గజాలు మాత్రమే వుత్పత్తి అయింది. అంటే, బట్టల కరువుఏర్పడి, ప్రజాసామాన్యం అవస్థ పడుతున్న సమయంలో, ఈ ఉత్పత్తి మరింత 11 వంతులు తగ్గిందన్నమాట. బొంబాయి మిల్లు యజమానుల సంఘాధ్యక్షుడు థాకర్సే, మొన్న అసంఘ వార్షిక సమావేశంలో ఈ వివరాలను వెల్లడిచేశారు.

ప్రభుత్వ అసమర్థతను స్పష్టం చేయడానికి యింత కన్నా వేరే నిదర్శనం కావాలా? ప్రజల కనీసపు అవసరాలను తీర్చగల పద్ధతిలో ప్రభుత్వం ఉత్పత్తిని సాగించలేకపోతుంది. ఈరోజుల్లో బట్టల ధర యుద్ధంకన్నా నాలుగురెట్లు పెరిగింది. బట్టలను కొనుక్కోవడం సామాన్య ప్రజలకు తలకు మించిన పని అయింది. కొన్ని ప్రదేశాల్లో బట్టలన్నీ లూటీచేయడం కూడా ప్రారంభమైంది. ఇలాంటప్పుడు బట్టల ఉత్పత్తి హెచ్చుడానికి బదులు, తగ్గింది. ఉత్పత్తి విషయంలో వ్యక్తి యాజమాన్యాన్ని, ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని, ఖండించడానికి ఇంతకన్నా వేరే తార్కాణం అక్కరలేదు.

బట్టల కరువువిషయంలో ప్రభుత్వంవారు "స్టాండర్డ్ బట్ట" ప్లాను ప్రకటించారు. ఈప్లానుకి పూర్తిగా తోడ్పడతామని బట్టలమిల్లు యజమానులు, 18 నెలల క్రిందటే తెలియచేశారట. 'స్టాండర్డు' బట్టను తయారు చేసి, 5000 జనాభాగల వూళ్ళకుకూడా సప్లయిచేస్తామని వాగ్దానం చేశారట. కాని, ప్రభుత్వం ఈవిషయం లో ఏమీ చేయలేదు.

ప్రజలకు చాలినంత బట్టను వెంటనే ఉత్పత్తిచేయడం ఎంతో అవసరమయినా, ప్రభుత్వం ఈవిషయంలో ఎంత తాత్సారం చేస్తుందో చూడండి—'స్టాండర్డు' ప్లాను ప్రకటించి ఇప్పటికి ఎంతోకాలమయినా, ఇంతవరకు దీనికి అన్నిరాష్ట్రాల, సంస్థానాల సహకారము సంపాదించలేకపోయింది. ప్రభుత్వం. పత్తిపరిశ్రమకు ఒక ముఖ్యకేంద్రమయిన ఇండూర్ సంస్థానం ఈప్లానుతో ఏకీభవించలేదు. ఇంకా శోచనీయవిషయం ఏమిటంటే, మద్రాసు రాష్ట్రం ఈప్లానుతో ఏలాంటి సౌకర్యం పెట్టుకోడానికి నిరాకరించింది. అంటే, ప్రజాజీవనానికి అత్యవసరమయిన పరిశ్రమను, అందరూ ఏకమై, ఏకముఖంగా సాగించేలాచేయడంలో ప్రభుత్వానికి ఎంతసామర్థ్యం ఉందో దీనివల్ల స్పష్టమౌతుంది.

ఇక, లక్షలకొలదిగ వున్న మిల్లు కార్మికులు ఈ ప్లానులో ఎక్కడా కనబడరు. ఈప్లాను కొనసాగించడానికి ప్రభుత్వం వీరి సహకారాన్ని, కృషిని, కోరలేదు. పైగా, ప్రభుత్వ అర్థికశాఖాధ్యక్షుడు, అధికధరల ఎలవెన్సులను ఆక్షేపిస్తూ గోలపెట్టాడు. కొందరు సోషలిస్టులయిన పరిశ్రమదారులు ఈగోలకు వంత పాడారు. ఇలాంటి ధోరణి తప్పకుండా కార్మికులను సమ్మెకు రెచ్చగొడుతుంది.

బొంబాయి మిల్లుయజమానులసంఘ ఉపాధ్యక్షుడు ఇటీవల సమ్మెలనుగురించి లెక్కలు ప్రకటిస్తూ, రాజకీయ, తదితర, అలజడుల్లో మొత్తం 9,25,000 రోజులున్నూ, సమ్మెలమూలంగా మరి రెండులక్షలరోజులున్నూ, బట్టల పరిశ్రమ నిలచిపోయిందని ప్రకటించాడు. ఈలెక్కలకు మనం ఆశ్చర్యపోనక్కరలేదు. తమకు ఇష్టంలేకపోయినా కార్మికులు సమ్మె చేయక తప్పింది కాదు. చాలినంత తిండి, తగినంత అలవెన్సు, ఆత్మరక్షణకు తగిన సౌకర్యాలు, పొందడానికి కార్మికులకు సమ్మె తప్ప మరొకదారి లేకుండా చేశారు. ఇంత జరిగినా, ఈ పరిశ్రమ ఆగిపోకుండా ఇంకా సాగుతూ వుందంటే, అది కార్మికుల కృషి ఫలితమే అని చెప్పక తప్పదు.

ఇదంతా పరిశీలిస్తే తేలే విషయం ఏమిటంటే—వుత్పత్తి విషయంలో ప్రభుత్వానికిగాని, మిల్లు సొంతదారులకుగాని, ప్రజల అవసరాలకు అనుగుణ్యమయిన విధానం ఏదీ లేదు; లక్షలాదిగ వున్న కార్మికుల సహకారాన్ని పొందాలనేదృష్టితో నిర్ణయించుకున్న ప్లానేదీ కనబడలేదు. ఈకార్మికులకేగాని తగిన ప్రోత్సాహమిస్తే బట్టల వుత్పత్తి ఎన్నోరెట్లు పెరగగలదు.

చౌకబట్టలను, అందరికీ సరిపడేలా వుత్పత్తి చేయడంలో ప్రజలందరు ఏకమై కార్మికులకు సహకారం చేయాలి; ప్రజలందరూ ఏకమై ఈవుత్పత్తివిషయంలో జోక్యం కలిగించుకోవాలి, ప్రభుత్వ అసమర్థతను ఎదుర్కోవాలి. లేకపోతే ఈ వుత్పత్తి ఇంకా హెచ్చి, ప్రజల అవసరాలు తీరడానికి బదులు; వుత్పత్తి తగ్గి, బట్టల కరువు ఇంకా తీవ్రమవుతుంది. ఉత్పత్తిమీద ప్రజల ఆజమాయిషీ; కార్మికులు, సొంతదారులు, ప్రభుత్వ ప్రతినిధులు, కలిసి జరిపే సంఘటిత కృషి—ఈ రెండింటిని సాధించినప్పుడే బట్టల కరువుసమస్య పరిష్కారం కాగలదు.

అభ్యుదయ రచయితలు
సంఘటిత మౌతున్నారు

కొణతమాత్మకూరులో నందిగామ తాలూకా (కృష్ణా) అభ్యుదయ రచయితల ప్రథమ సమావేశం 4-4-43 వ తేదీన శ్రీ వట్టికొండ రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది. మొత్తం 20 మంది సభ్యులలో 17 గురు హాజరయారు. ఈ సంవత్సరానికి శ్రీ చావ రామలింగయ్య (కార్యదర్శి), సుంకర సత్యనారాయణ, వట్టికొండ రామకోటయ్య, వాసిరెడ్డి భాస్కరరావు, చావ నారాయణరావు గారలు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ వట్టికొండ రంగయ్య, చావ రామలింగయ్య, సంపాదకత్వ క్రింద వ్రాత మాసపత్రిక నొకటి నడపటానికి తీర్మానించబడింది. పత్రిక కార్యాలయం వీరులపాడులో.

దేశ సేవాదీక్ష
ఉగ్గుపాలతో రంగరించాలి

చిన్నతనంలో పిల్లలు ఆటలాడుతూ, పాటలు పాడుతూ, కులాసాగా కాలక్షేపం చేస్తుంటారు. కుల, మత, వర్గ, విచక్షణ లేకుండా, తోటిపిల్లలతో ఎంతో ఆప్యాయంగా మెలగుతూ, స్వేచ్ఛగా తిరుగుతుంటారు. పిల్లల తలిదండ్రులు ఏవర్గానికి చెందియున్నప్పటికీ, వీరి మనస్తత్వం నిష్కల్మషంగా ఉంటుంది. అందువల్ల చిన్నతనంలో పిల్లల హృదయాల్లో హత్తుకుపోయిన భావాలే, వాళ్ళ జీవితభవిష్యత్తును నిర్ణయిస్తాయి. చిన్న తనంలోనే తగు జాగ్రత్తలు తీసుకొని చక్కటి క్రమశిక్షణ, విద్యాభ్యాసమూ, మంచి నడవడి అలవాటుచేస్తే, వాళ్ళ జీవితాలు దినదిన ప్రవర్ధమానమౌతూ చక్కగా రాణిస్తాయి

స్వాతంత్ర్యకాంక్షను రేకెత్తించాలి

అందుచేత దేశానికి, సమాజానికి కూడా అభివృద్ధికరమైన భావాలనూ, విజ్ఞానాన్ని పిల్లలకు ఉగ్గుపాలతోనే నూరి పొయ్యాలి. స్వాతంత్ర్యాన్ని ప్రేమించే, స్వాతంత్ర్యంకోసం ఉబలాటపడే, దేశసేవకులుగా తయారుచేయాలి.

రష్యాలో విప్లవానంతరం సోషలిస్టు ప్రభుత్వం, పిల్లలవిషయంలో ఎంతో జాగ్రత్త తీసికొంది. 8 సంవత్సరాల వయస్సు నుంచి శిక్షణయిస్తూ, విద్యావిధానంలో సంపూర్ణమైన మార్పులు తీసికొచ్చి, రష్యన్ బాలబాలికలను ఆదర్శ కమ్యూనిస్టు యోధులుగానూ, నూతన సమాజనిర్మాతలుగానూ తయారు చేస్తున్నారు

ఇందువల్ల మనం బాలసంఘాలను స్థాపించి, బాలబాలికల భవిష్యదభివృద్ధికి కృషిచేయాలి. యుద్ధం ప్రారంభమయ్యాక, దేశంలో కల్గిన రాజకీయ సంచలనంతోపాటు, బాలబాలికల్లో కూడ రాజకీయచైతన్యం పెంపొందుతోంది. దేశసేవ చేయటంకోసం బాలబాలికలు ముందుకురుకుతున్నారు. ఊరేగింపుల్లో పాల్గొంటున్నారు విప్లవగీతాలను పాడుతున్నారు.

మలబారులో ఆదర్శకృషి

ఈ వుత్సాహం చూచే అనేక ప్రాంతాలలో బాలసంఘాలు స్థాపించబడుతున్నాయి. ఇప్పటి కప్పుడే మలబారులో బాలసంఘాలు ఆదర్శంగా పని చేస్తున్నాయి కూడా. 6300 మంది బాల బాలికలు బాలసంఘాలలో సభ్యులుగా చేరారు. పిల్లలకు చక్కటి క్రమశిక్షణ అలవరుస్తున్నారు. చదువుకోకుండా గాలిగా తిరిగే పిల్లలపైనా, అసభ్యంగా ప్రవర్తించే పిల్లలపైనా, బాలసంఘం చర్య తీసికొంటుంది. పిల్లలు మారాముతో గల్లంతులు చేస్తుంటే; తలిదండ్రులు బాలసంఘాలకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇంతేకాక, రాజకీయ విషయాల్లోకూడ యీ సంఘాలు ముందడుగు వేస్తున్నాయి. రెడ్‌ఆర్మీని అభినందిస్తూ మెయిస్కీకి తంతులిచ్చారు. గాంధీజీతో మాట్లాడడానికి రాజాజీకి అనుమతివ్వాలంటూ తీర్మానించి పంపారు. సంపూర్ణ శిక్షణ పొందటానికి తహతహ లాడుతున్నారు.

పెడమార్గాలను అరికట్టాలి

ఇదేవిధంగా మన రాష్ట్రంలోకూడా బాలసంఘాలను స్థాపించటానికి మనం పూనుకోవాలి. మనం అశ్రద్ధచేస్తే, యీ బాలబాలికలను పెడమార్గాలు త్రొక్కించే ఉద్యమాలు తలలెత్తుతాయి. జర్మనీలో ఇలాగే పిల్లలందరకూ నాజీజం బోధిస్తూ, [illegible] మానవజాతి హంతకులుగా తయారు చేయటానికి హిట్లరు ముఠా ప్రయత్నిస్తోంది. మన దేశంలోకూడా హిందూమహాసభలాంటి మతసంస్థలు ముందే తొరవ తీసికొని పిల్లల్లో మత తత్వాలనూ, సంకుచిత భావాలనూ రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ అభివృద్ధి నిరోధక ప్రయత్నాలను మనం తీవ్రంగా నివారించాలి. మనబాలబాలికలను "స్వాతంత్ర్యమూ, శాంతి, అభ్యుదయమూ" గల సమాజాన్ని సృష్టించే వీరులుగా తయారు చేయాలి. ప్రతి గ్రామంలోనూ, పట్టణంలోనూ బాల సంఘాలను నిర్మించాలి. నిర్మించి యీ ఉద్యమాన్ని అత్యున్నత స్థాయికి కొంపోవాలి.

బాల సంఘాల
ఆశయాలు, నిబంధనలు, కార్యక్రమం

ఆశయం — ఈ సంఘం స్వాతంత్ర్యమూ, శాంతి, అభ్యుదయమూ కల సమాజం కొరకూ, బాలబాలికల శరీరాభివృద్ధికీ, విజ్ఞానాభివృద్ధికీ పాటుపడుతుంది.

నిబంధనలు — 8-14 సంవత్సరాల మధ్యవయస్సు కలిగిన బాలురూ, 8-12 సంవత్సరాల మధ్యవయస్సు కల్గిన బాలికలూ యీ సంఘాల్లో చేరవచ్చు సభ్యత్వరుసుం లేదు. ఈ సంఘం స్థానిక యువజన సంఘానికి అనుబంధ శాఖగా పనిచేస్తుంది. యువజనసంఘం లేనిచోట, విద్యార్థిసంఘానికి అనుబంధశాఖగా ఏర్పాటు చేయవచ్చు.

కార్యక్రమం — (1) కొతుక్కు, చరపట్టీ, చెడుగుడు మొదలైన ఆటలాడుట; పరుగెత్తుట, ఎత్తుదూకుట, డ్రిల్లు మొదలైనవి అలవాటుచేయించుట. (2) విప్లవ గీతాలు, కోరస్ (సమిష్టి గానము). ప్రాక్టీసు చేయించుట (3) నాటకాలు. (4) ఊరేగింపుల్లోనూ ప్రదర్శనాల్లోనూ పాల్గొనుట. (5) వీరగాథల్ని, విప్లవగాథల్ని వివరించుట.

ప్రతిసభ్యుడూ యీక్రింది ప్రతిజ్ఞను చేయాలి.

1. ప్రతిరోజూ స్నానం చేస్తాను.
2. పరిశుభ్రంగా వుంటాను.
3. పాఠాలు శ్రద్ధగా చదువుతాను.
4. రోజూ ఆడుకుంటాను.
5. నియమంప్రకారం భోంచేస్తాను.
6. ఇతరులకు సహాయం చేస్తాను.
7. బాలసంఘపు నిబంధనలకు కట్టుబడిఉంటాను.

— కామ్రేడ్ కడియాల గోపాలరావు

ప్రజాశక్తి

బుధవారం 21-4-1943

దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కులు

దక్షిణాఫ్రికాలో షుమారు 2 లక్షలభారతీయులున్నారు. వీరిలో వ్యాపారంచేసికొనే కొలదిమంది మినహా, అత్యధిక సంఖ్యాకులు కష్టపడి పొట్టపోసుకొనే పేదలు. యూరోపియన్ పెట్టుబడి దారులు తమతోటలలోనూ, పరిశ్రమలలోనూ పనిచేయించుకొని లాభం పొందటానికి, ఇండియాప్రభుత్వ సహాయంతో 'కంట్రాక్టు కూలీలు' అనే పేరుతో బానిసలుగా భారతీయులను గతశతాబ్దంలో తీసుకుపోయారు. ఈభారత కూలీల శ్రమవల్లనే దక్షిణాఫ్రికా పరిశ్రమలు, వ్యవసాయము, ఎంతో అభివృద్ధిచెందాయి. కంట్రాక్టు పూర్తి అయ్యాక భారతీయులు అచటనే స్థావర మేర్పరచుకొని పౌరసత్వ హక్కులను సంపాదించాలని ఎంతోకాలాన్నుంచి కృషి చేస్తున్నారు. 19వ శతాబ్దం ఆఖరులోనూ, 20 శతాబ్దం ఆరంభంలోనూ, గాంధీజీ నాయకత్వంక్రింద అనేక పోరాటాలను జరిపారు. ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకొన ప్రయత్నించారు.

కాని ఆఫ్రికాలోని శ్వేతజాతుల దురహంకారం వృద్ధిపొందుతూనేవచ్చింది. భారతీయులు ప్రత్యేక గూడెములలోనేవుండాలనీ, యూరోపియనులున్న ప్రాంతాలలో ఆస్తులను సంపాదించరాదనీ ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనకు ముఖ్యపునాది శ్వేత జాతికి చెందిన పెట్టుబడిదారులు. యూరోపియన్ ప్రాంతాలలో [illegible] వ్యాపారానికి భారతీయుల పోటీవుంటుందని వారి భీతి. అందుచే భారతీయులు అనాగరికులనీ, అస్పృశ్యులనీ ప్రచారంచేసి, తెల్లజాతి ప్రజలలో రంగుజాతులపై విద్వేషం కల్గించుతున్నారు. ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసి, భారతీయులు వగైరా ఆసియా జాతులు ప్రత్యేక గూడెములలో నివసించాలనీ, యూరోపియన్ ప్రాంతాలలో [illegible] చేయరాదనీ శాసనాలు చేయించుకొన్నారు. అలాంటిదే పెగాశ బిల్లు దక్షిణాఫ్రికా పార్లమెంటులో ప్రవేశపెట్టబడింది.

[illegible] పట్టణంలో తెల్లవారి ప్రాంతంలో భారతీయులు స్థలాలను కొన్నారట. అమ్మినది తెల్లవాడే. కొన్నవారు పూర్తి ధర ఇచ్చారు. కాని తెల్లజాతీయ దురహంకారులకు ఇది దురాక్రమణగా కన్పించింది. అదుపులేని [illegible] నాగరికత లేని వ్యాపార న్యాయాన్ని కూడ వీరు అంగీకరించుట లేదు. తమవ్యాపారానికి భారతీయులు పోటీవస్తారనే భీతితో తెల్ల జాతి పెట్టుబడిదారులు ఆందోళనచేసారు. ప్రభుత్వం మూడు ఏండ్లవరకు భారతీయులు తమకు ప్రత్యేకించబడిన గూడెములలో తప్ప ఆస్థిని కొనరాదని నిషేధించుతూ బిల్లు తెచ్చింది. దీనివల్ల భారతీయులు ఇతర ప్రదేశాలకు విస్తరించకుండా అరికట్టబడుతున్నారు. ఉదాహరణకు డర్బన్‌పట్టణంలో 70వేల తెల్లవారికి 5400 ఎకరాలు ప్రత్యేకించబడింది: భారతీయులు 24 వేలమందికి 204 ఎకరాలు ప్రత్యేకించబడింది. ఈఅన్యాయమైన నియమాన్ని అతిక్రమించరాదని ప్రస్తుత బిల్లు ఉద్దేశించబడింది. అసలు ఈ బిల్లులో ఆక్షేపణీయమైనది కేవలం భారతీయులు తమకు ప్రత్యేకించబడిన స్థలంలో వుండాలనటంమాత్రమేకాదు. పైనచెప్పినటుల వ్యాపారం వగైరా భారతీయుల ఆర్థిక జీవితానికి సంబంధించిన అవకాశాలను అరికట్టటయే దీని ఉద్దేశం.

దక్షిణాఫ్రికా పార్లమెంటులో ఈ బిల్లు అపుడే రెండు రీడింగులు పొందినయింది. వ్యతిరేకపక్షంకూడా ప్రభుత్వాన్ని బలపరచింది. మంత్రివర్గంలో సభ్యుడయిన డాక్టర్ హోఫమియర్ వ్యతిరేకత తెల్పి తటస్థంగా వూరుకొన్నారు. ప్రభుత్వం బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలనే సూచనను తోసిపుచ్చి త్వరత్వరగా శాసనంచేయాలనిప్రయత్నించుతోంది. అసలుదీనిలోవున్నరహస్యమేమిటి? త్వరలో దక్షిణాఫ్రికా పార్లమెంటుకు ఎన్నికలు జరుగుతాయి. వ్యతిరేకపక్షం, తెల్లజాతుల దురహంకారాన్ని రెచ్చగొడుతూన్నా తమ జాతీయాధిక్యతను దబ్బాకొట్టుకునే పాపిష్టు అభిమానులు. ఎన్నికలలో వారిని ఎదిరించడానికి బ్రిటీషు సామ్రాజ్య వాదుల పెద్దబ్బాయి ఆయిన స్మట్సుసేనాని ముఠా, తమకూ తెల్ల జాతి దురహంకారంవుందని రుజువుచేసికోడానికి యీ బిల్లును తెచ్చింది. ఏమంటే, దక్షిణాఫ్రికా జనసంఖ్యలో నూటికి 75 వున్న ఆదిమనివాసులకు, భారతీయులకు, ఓటింగుహక్కులేని జాతీయ దురహంకారం వ్యాపించివున్న తెల్లవారిఓట్లు వ్యతిరేకః కానికి పోతాయనే భీతితో స్మట్సు ప్రభుత్వం యీ శాసనాన్ని చేస్తోంది.

భారతదేశంలో అన్నిపక్షాలు పైశాసనానికి అసమ్మతి తెలిపాయి. దక్షిణాఫ్రికాలో ఇండియాప్రభుత్వ ఏజెంట్లుగా పనిచేసిన సర్ శ్రీనివాసశాస్త్రి, రజా ఆలీ ప్రభృతులు యీ బిల్లును తీవ్రంగా ఖండించారు. ముస్లింలీగ్ నాయకుడు జిన్నా తరతరాల నుండి అచట నివసించుతున్న భారతీయుల ప్రతిష్ఠకు, భారతదేశ ప్రతిష్ఠకు బిల్లు భంగకరమని ఆక్షేపించారు. కాని ఈప్రకటనలన్నీ స్మట్సు ఉదారమైన రాజకీయవేత్తఅనీ, అతడు యిలాంటి శాసనం జరుగనియ్యడం ఆశ్చర్యకరమనే భావాలను వెల్లడించాయి.

కాని ఇవి సమస్య యొక్క మూలతత్వాన్ని బయటపెట్టలేదు. 1938 లో అఖిలభారత కాంగ్రెసు కమిటీ దక్షిణాఫ్రికా భారతీయులు తమ హక్కులకొరకు పోరాటం సాగించడంలో, పరిపాలకులపైపు చూడక, తక్కిన పీడితప్రజలగు ఆదిమనివాసులగు నీగ్రోలతోనూ, యితర ప్రజలతోనూ కలసి సంయుక్త సంఘటన నిర్మించాలని తీర్మానించింది. కాని ఆ తీర్మానాన్ని గాంధీజీ తరువాత ఉపసంహరించుకునేటట్లు చేసాడు. పెట్టుబడిదారీ రాజకీయవేత్తలకు,దక్షిణాఫ్రికాలోని తక్కిన పీడితప్రజలతో కలసి భారతీయులు తమ అందరిహక్కులకై పోరాడటం ప్రమాదకరంగా తోచింది. అడ్డుతగిలారు. నేడుకూడా వివిధపక్ష నాయకులిచ్చే ప్రకటనలలో పరిపాలకులపైపు ఆశతో ఎదురు చూడటమే కాన్పించుతోంది. కాని యీ విధానంవల్ల దక్షిణాఫ్రికా భారతీయ సమస్యను ఎన్నటికి పరిష్కరించజాలము. కాబట్టి భారతీయులు, నీగ్రోలు వగైరా తక్కిన పీడిత ప్రజలందరితో కలసి పౌరసత్వ హక్కులకై పోరాడాలి. దక్షిణాఫ్రికాలో నివసించే ప్రజలందరికి ఓటింగుహక్కు, పరిపాలనలో సమాన భాగస్వామ్యం యిచ్చే వట్టి ప్రజాస్వామిక ప్రభుత్వం కొరకు కృషిచేయాలి. అపుడే దక్షిణాఫ్రికా భారతీయ సమస్య సంపూర్ణంగా, సంతృప్తికరంగా పరిష్కారమవుతుంది.

దక్షిణాఫ్రికాలోని తెల్ల పెట్టుబడిదారులలో ప్రభుత్వ పక్షం, వ్యతిరేక పక్షం కూడ భారతీయ సమస్యవిషయంలో జాతీయ దురహంకార పాలసీనే అవలంబించు తున్నాయి. ప్రపంచ ప్రజలపక్షంలోచేరి ప్రజాస్వామిక హక్కులకొరకుపోరాడుతున్నామని చెప్పుకునే స్మట్సు ప్రభుత్వం రంగుజాతుల ద్వేషాన్ని రగుల్కొల్పే శాసనాన్ని చేయడం క్షంతవ్యంకాదు. ఈ పాలసీ పీడిత ప్రజల సందేహాలను హెచ్చింపజేస్తుంది: మిత్రరాజ్యాల యుద్ధకృషియెడల వారిలో నిరుత్సాహాన్ని కలుగజేస్తుంది. కాన, మిత్రరాజ్యాల ప్రజలు దక్షిణాఫ్రికాలో భారతీయులకు, వారితో పాటు పీడితులైన ఆదిమజాతులకు, జరుగుతున్న అన్యాయాన్ని తొలగించాలని ఆందోళన చేయాలి. మిత్రరాజ్యాల యుద్ధాశయాలకే యిది విరుద్ధమని ఎలుగెత్తిచాటాలి.

పార్టీ ఫండు

27_10_1942 నుండి 17_4_43 వరకు జమా ఖర్చులు

కామ్రేడ్స్,

మేడే నాటికి మన రాష్ట్రంలో పార్టీఫండు 2 లక్షలు పోగుచేయాలని నిర్ణయించుకున్నాము. కాని ఇంతవరకు జిల్లాలు, రాష్ట్రకమిటీ కలసి రు 1,23,341-3-9 మాత్రమే వసూలుచేశాయి. మేడే దగ్గరకు వస్తోంది. మన కోటామాత్రం పూర్తి కాలేదు. తీసుకున్న కోటాను పూర్తిచేయకపోవడం బోల్షివిక్కు విధానంకాదు. కామ్రేడ్సు వెంటనే రెండులక్షల కోటాను పూర్తి చేయడానికి పూనుకోవాలి. పూనుకోవలసినమేకాము. మేడేనాటికి మన రాష్ట్రకోటాను పూర్తిచేసి, త్యాగంలోను బోల్షివిక్ కార్యదీక్షలోను, కమ్యూనిస్టు చైతన్యంలోను, ఆంధ్రపార్టీ అగ్రగామియని రుజువుచేయాలి!

ఇంతవరకు వసూలైన మొత్తానికి జమాఖర్చులు ఈక్రిందఇస్తున్నాము.

ఇందులో వెండి, బంగారంరూపంలో వచ్చిన విరాళాల విలువ కలుపలేదు. అవి విక్రయించి, తరువాత జమాఖర్చులలో చేర్చుతాము.

—విప్లవాభి వందనాలతో రాష్ట్రకమిటీ

జమలు

రాష్ట్రకమిటీ వసూళ్ళు	28 072—11—0
విశాఖపట్టణం జిల్లా	214—14—3
తూర్పు గోదావరిజిల్లా	2.302—15—0
పశ్చిమ గోదావరిజిల్లా	5.719—0—0
కృష్ణాజిల్లా	43 871—4—3
గుంటూరుజిల్లా	34.474—14—9
నెల్లూరుజిల్లా	6.710—6—6
చిత్తూరుజిల్లా	192—7—0
అనంతపురంజిల్లా	546—0—0
కడపజిల్లా	105—2—0
కర్నూలుజిల్లా	206—2—0
రైల్వే స్టేటు (నైజాం)	226—7—0
	700—0—0
	1.23 341—3—9

ఖర్చులు

సెంట్రల్ కమిటీకి	72 061—2—9
ప్రజాశక్తి పత్రికకు	24,778—0—3
ప్రజాశక్తి ప్రెస్‌కు	7 338—7—10
రాష్ట్ర ఆఫీసుకు	8 033—8—9
జిల్లాలకు సబ్సిడీ	10 968—9—5
ఇతర	161—8—9
	1.23,341—3—9

గ్రంథసమీక్ష

సోవియటు స్త్రీ

రచయిత: అనటోల్ గ్లబోవ్

అనువాదం: రామమోహన్

వెల 12 అణాలు

పుస్తకాలకు:— విశ్వసాహిత్యమాల, ముంగండ, (వయా) అంబాజీపేట, తూర్పుగోదావరిజిల్లా.

ఈనాటకంలోని సన్నివేశాలన్నీ ప్రథమ పంచవర్ష ప్రణాళిక నాటివి.

మానవ సమిష్టి సమాజంలో ఉండే సమస్యలు, ప్రేమసమస్యలు, దైనందిన గృహజీవిత సమస్యలు, పార్టీ జీవితసమస్యలు చక్కగా చిత్రించారు రచయిత. పాత కొత్తల కలయికలోని ఘర్షణను తెలిపే గాథ ఇది. రచయిత చెప్పినట్లు "మానవుల మధ్య పూర్వపు పాత్వం మధ్య మానవ స్త్రీ" ని చిత్రించారు. స్త్రీ పురుష సమానస్వాతంత్ర్యం అంటే, విషయలోలత్వం అని, రష్యాను గురించి అభూతకల్పనలల్లేవారికి, ఇందులోని వాస్తవిక జీవితం మంచి జవాబిస్తుంది. "ప్రకృతిని జయించకుండానే: స్త్రీ పురుషునితో సమానంగావు దారి" అనే సోవియటు ఆదర్శం ఈ నాటకంలో బాగా తెల్పారు గ్రంథకర్త.

ఇందులో ఇంగా, గ్లపిరా, మీరా, నాస్త్యా అనే స్త్రీ పాత్రలు ప్రధానమైనవి.

"ఇంగా" శక్తిసామర్థ్యాలతోపాటు మేధాసంపత్తి కూడా గలది. మంచి కృతనిశ్చయంగలది. ఏపురుషుని కిని [illegible] ఇంకా మిన్నయని కూడా చెప్పవచ్చు తాను ప్రేమించిన "డిమిట్రీ" పార్టీ జీవిత నిర్వహణంలో దిగజారుతున్నపుడు, తన వెంటనే ట్నమూ, తనవ్యక్తిగత అనురాగాన్ని చంపుకొని, పార్టీకోసం, సోవియటుదేశంకోరి పునర్నిర్మాణ కోసం తిరిగి వ్యక్తిని పొందుతుంది.

"మీరా" రష్యను విప్లవంలో, స్త్రీత్వం కూడా మరచిపోయిన కావరు ఈమెపాత్ర. అతివాద వైఖరిని తెలియజేయడానికి ప్రవేశపెట్టారు. "నాస్త్యా" ఈనాడు భారతదేశంలో ఎక్కడపట్టినా కన్పడే పాతకాలపు స్త్రీ. మొగుడు కొట్టడం కూడా దేవుడిశాసనమనుకొనే రకం.

మొత్తం నాటకం అంతటిలోనూ ప్రాధాన్యత వహించేది "గ్లపిరా". ఇంగాను ప్రేమించి తనను నిర్లక్ష్యపరచిన భర్తమీదనే గ్లపిరా మొదట ఆధారపడుతుంది. వంటయింట్లోంచి క్రమ్గుతుంది పార్టీ కార్యదర్శి వృద్ధుడూ అయిన "సోమావ్" చేయూతతో, వంటయింటినుండి విముక్తి పొందుతుంది. తనమీదతాను ఆధారపడగల్గే స్థితికి వచ్చింది. రాజకీయంగా విముక్తిపొందిన తర్వాతకూడా, గ్లపిరాలో మాతృత్వం సహజంగాను, పవిత్రంగాను వుండి స్త్రీలలోని ప్రత్యేక స్త్రీత్వ లక్షణాలను వదలుకోకుండానే పురుషునితోబాటు స్త్రీ సమానురాలుగా స్వతంత్రురాలుగా ఉండాలనే, సోవియటు ఆదర్శాన్ని ఈ పాత్రలో చక్కగా ప్రదర్శించారు రచయిత.

సామాజికంగా ఎంతో వెనుకబడిన మనం, ముఖ్యంగా పార్టీ జీవితం వ్యక్తిజీవితం ఘర్షణలలో ప్రతి కామ్రేడ్సు తప్పక చదవవలసిన గ్రంథమిది.

"భారతీయులకు స్వాతంత్ర్యంలేనిదే, బ్రిటిష్ ప్రజలకు స్వాతంత్ర్యం సున్న"

లండన్‌లో యీ నెల 13 వ తేదీని "జలియన్ వాలాబాగ్ స్మారకదినోత్సవం" జరిగింది. 4 లక్షల మంది బ్రిటిష్ రైల్వే కార్మికులకు ప్రతినిధి, [illegible] పార్క్సు, సభాధ్యక్షత వహించారు. [illegible] నుండి బ్రిటిష్ పౌరుల సమక్షంలో [illegible] జాతీయ గీతాలు పాడారు, [illegible] మీద ప్రాసిస్తు వ్యతిరేక సంగీతం [illegible] వరవశులుగా చేసింది. పార్లమెంటులో లేబర్ పార్టీ సభ్యులైన [illegible] ఉపన్యసిస్తూ, బ్రిటిష్ ప్రజాభిప్రాయం భారతదేశ స్వాతంత్ర్యాన్ని [illegible] వెల్లడించారు. "భారతీయులకు [illegible] లేనిదే బ్రిటిష్ ప్రజలకు స్వాతంత్ర్యం సున్న" అనే యీ ఉద్దేశపూరితంగా ఉపన్యసించారు. బ్రిటిషు మంత్రివర్గంలోని లేబర్ పార్టీ నాయకుల్ని అతడు తీవ్రమైన భాషలో విమర్శించారు. [illegible] ఏవేషంవేసినా, వారు సామ్రాజ్యవాదులే. [illegible] పామీడత్తు, కృష్ణమీనన్, [illegible] ప్రముఖులు సభలో ఉపన్యసిస్తూ, అమెరీ (ఇండియా కార్యదర్శి)ని, వైస్రాయిని, వారి పదవుల నుండి తొలగించాలని కోరారు. ఇండియాలో జాతీయప్రభుత్వాన్ని నిర్మించేటందుకు బ్రిటిష్‌ప్రభుత్వం [illegible] కాంగ్రెసునాయకులందరినీ విడుదలచేసి, జాతీయనాయకులతో సంప్రదింపులు జరపాలని తీర్మానం ఏకగ్రీవంగా [illegible]

సద్దాపికి చక్కని అదను యిదే. నిర్దిష్టమైన ఒక ప్లాను ప్రకారం నడవడానికి సమయం ఇదే".

ఆకలి! ఆకలి!!

ఈ విధంగా మన భారతదేశ విముక్తికై ప్రపంచ ప్రజలు తహతహలాడుతూంటే, బ్రిటిషు సామ్రాజ్యవాదులకు చీమ కుట్టినట్లయినాలేదు. దేశంలో ఆహార పదార్థాల కరువుతో ప్రజలు "ఆకలి! ఆకలి" అని అల్లలాడుతున్నారు. ఇది పంచమాంగ దళానికి ఎంత చక్కని అవకాశమో నిరంకుశాధికారులకు తల కెక్కడంలేదు. బెంగాల్‌లో వర్తకులు లూటీలకు భయపడి, ఆహార పదార్థాలను ఒకజిల్లానుండి మరొక జిల్లాకు పంపడమే మానుకుంటున్నారు. పేంకొద్దీ ప్రజలు ఆకలికి తాళలేక, వచ్చిన ధాన్యాన్ని ఏమి చేస్తారో అనే భయంతో దాన్యం తెప్పించడమే కట్టిపెట్టేస్తున్నారట. అనేకపార్లు జపాన్ బాంబులకు గురి అయిన ఫేనీలో ఏప్రిల్ 1 వ తేదీని ధాన్యం, బియ్యం లూటీచేయబడ్డాయి. చిట్టగాంగ్ జిల్లాలో అనేకచోట్ల బియ్యం రూపాయకు 2 లేక 2½ సేర్లే: పై పరిస్థితుల వల్ల ఇట్టి లూటీలు ఇంకా వ్యాపించడానికి అవకాశం ఉంది.

కమ్యూనిస్టులపై దాడి

ఒకవైపు ఆహారపదార్థాల సమస్యను సామ్రాజ్యవాదులు తమ అసమర్థతవల్ల పరిష్కరించలేకపోతూంటే, కమ్యూనిస్టులు ప్రజాసమీకరణ ద్వారా, ప్రజా ఐక్యతతో పరిష్కరించుచున్నారు. పంచమాంగదళానికి ఇష్టము దురాక్రమణకూ ఈ అల్లరులలో ఎంత అనుకూలిస్తుందో పేరికిరాదను అయితే, నిరంకుశాధికారులకు కమ్యూనిస్టుల కృషి కంటకంగా తోస్తుంది. రంగపూర్, బంకూరా జిల్లాలలో జిల్లా కమ్యూనిస్టు నాయకులను, మిడ్నాపూర్ జిల్లాలో 18 గురు జిల్లా పార్టీ నాయకుల్ని, పోలీసులు అరెస్టుచేశారు. కర్నూలులో లూటీ జరగకుండా చేయడానికి ప్రయత్నించిన కామ్రేడ్ వల్లారెడ్డి విషయంలో విచారణ విలబడలేక, డిఫెన్సు గాలీను పోయారు. కర్నూలులో కమ్యూనిస్టు నాయకులైన కామ్రేడ్స్ యూసుఫ్, నంతోషిలను ఎదర్తుచేశారు. భారతకమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీలో సభ్యులైన కామ్రేడ్ సర్దేశాయి ప్రభుత్వాధి కారులచే అరెస్టు చేయబడ్డారు. మలబార్ పార్టీ పత్రికకు మద్రాసు ప్రభుత్వం రు 1000 ధరావతు కోరింది. దేశీయులలో జపాన్ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రంగా కొనసాగిస్తూ, ఆహారసమస్యను సత్రమవద్ధతులలో పరిష్కరించుతూన్న పార్టీ ఒక్కకమ్యూనిస్టుపార్టీయే. ఇట్టి పార్టీమీద ప్రభుత్వ నిరంకుశాధికారులు ఈవిధంగా దాడి సల్పడం — పంచమాంగ దళానికి సహాయం చేయడం తప్ప మరొకటికాదు. దేశరక్షణలను బలపరచడానికి కృషిచేసే కమ్యూనిస్టులను అరెస్టు చేయడానికి వినియోగించే ఇండియా డిఫెన్సుచట్టం, దేశరక్షణచట్టం కాజాలదు దేశభక్షణ చట్టమనిపించుకుంటుంది.

అమెరీ భాగోతం

పార్లమెంటులో ఇండియా కార్యదర్శి అమెరీ ఒక ప్రశ్నకు జవాబిస్తూ, భారతదేశంలో ఆహారపదార్థాల పరిస్థితి చాలావరకు బాగుపడిందని తెలియజేశాడు. బెంగాల్‌లో కొన్ని పట్టణాలకు సప్లయి ఎలా చేయడమనేసమస్యయే నేడు ఎక్కువ ఆందోళన కలిగిస్తోందన్నాడు. కాని, అక్కడి ప్రజలకు దాదాపు అన్ని ఆహార పదార్థాలు ఇతర చోట్లనుండి దిగుమతి అవుతున్నాయని జవాబిచ్చాడు. మద్రాసు గవర్నరు చిత్తూరులో ఉపన్యసిస్తూ, మంచిరోజులు వస్తున్నాయనీ, కావలసినంత తిండి ప్రజలకు లభిస్తుందనీ సంతృప్తి పరచ జూచాడు. అమెరీ భాగోతం, గవర్నరు తీపి పలుకులు, కొత్తవేమీకాదు. ప్రజలు వీటితో విసుగెత్తిపోయారు.

కార్మికులపై గొడ్డలి పెట్టు

నేటి ఆర్థిక సంక్షోభంలో కార్మికుల ఉత్పత్తిని వృద్ధిచేయడానికి వారి సహకారాన్ని పొందడానికి బదులు, ఇండియా ప్రభుత్వం "దేశరక్షణ" పేరుతో కార్మికులపై కొత్తకొత్త నిర్బంధ చట్టాలను అమలు పరచుతోంది. కార్మికుల్ని పని మానివేయవలసిందని పురిగొల్పితే, అది నేరం అని, ఫ్యాక్టరీ యజమానులు తమ క్రింద పనిచేసే కార్మికుల్ని హర్తాళు చేయకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని శాసించుతూ, ఇండియా రక్షణ చట్టానికొక కొత్త నిబంధనను చేర్చింది. కార్మికుల్ని సమ్మెలకూ, హర్తాళలకూ, పురిగొల్పేది వీరి యెడల ప్రభుత్వమూ, యజమానులూ అవలంబిస్తూన్న నిరంకుశ విధానమే గాని మరొకటి కాదు. కార్మికుల ఐక్యత ఒక్కటే ప్రభుత్వ విధానాన్ని మార్చగలదు.

దేశరక్షణ — మిలిటరీ ఖర్చు

ఈ నెల 12వ తేదీని బ్రిటిషు పార్లమెంటులో సర్ కిగస్లీవుడ్ ఆదాయ-వ్యయ పట్టికను ప్రవేశపెడుతూ, ఇండియా భరించవలసిన ఖర్చులో చాలాభాగం బ్రిటనే భరించవలసి వచ్చిందనీ, అందువల్ల బ్రిటన్‌కు ఎక్కువ ఖర్చు పడబోతున్నాయనీ, తెలియపరచాడు. పాపకాన్ని నాశన చేయడానికి అన్ని దేశాల ప్రజలు కలిసికట్టుగా మిలిటరీ ఖర్చును భరించక తప్పదు. కాని, ఇండియా ప్రజా శక్తి సామర్థ్యాలనుబట్టి, [illegible] బ్రిటిషు ప్రభుత్వం తనకున్న అధికార బలాన్ని అవకాశంగా తీసుకొని, భరించలేని మిలిటరీ ఖర్చుల్ని మనపై రుద్దుతోంది. పైపెచ్చు, ఇండియా [illegible] మిలిటరీ ఖర్చుగా అధికభాగం తామే పెట్టు[illegible]

[illegible] ఉద్యమ పోరాటం

[illegible] సామ్రాజ్యవాదుల [illegible] భారతదేశం [illegible] "హిమాలయ [illegible]" అను శీర్షికన [illegible] సంపాదకీయ వ్యాఖ్యానం చేస్తూ, జపాను [illegible] గురించి ఎన్ని [illegible] పోరాటాన్ని గురించి [illegible] సామ్రాజ్యవాద [illegible] ఎంతో [illegible] కలిగించది [illegible] సమిష్టి [illegible] నేషనల్ యొక్క [illegible] బలంగా కాదని, ఇండియా [illegible] కేవలం [illegible] బాగా స్పష్టంగా [illegible] ఈ రెండు పత్రికలూ సాధారణంగా [illegible] దాన్ని [illegible] నేత్రాల [illegible]

హిందూమహాసభలో అభివృద్ధి

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల [illegible] పైపు జపాను ఫాసిస్టు ప్రమాదం [illegible] [illegible] ఐక్యతా నినాదము బలపరుస్తున్నారు. [illegible] సంవత్సరం [illegible] భారత హిందూ మహాసభ [illegible] దర్శిగావున్న మహేశ్వర్ దయాళ్ [illegible] [illegible] ఇటీవల కాన్పూరు సమావేశంలో [illegible] హిందూమహాసభ నేడు అవలంబిస్తూన్న [illegible] తీవ్రంగా విమర్శించారు. "హిందూమహాసభ [illegible] ఉత్సాహాన్ని రేకెత్తించలేక పోతుంది [illegible] కేవలం విహాయిలను సమ్మెయిచేసే [illegible] తయారయింది." అన్నారు. వైజాగ్ [illegible] "భారతదేశం అంతా ఏకఖండం" (Geographical unity) అనే వివాదంతో హిందూ [illegible] నాయకుల్ని పురెక్కించాడు. దానితో [illegible] నాయకులు మైమరచి [illegible] [illegible] యి బహు చక్కగా [illegible] మునిగోయారు [illegible] నాయకుల నాయకత్వం [illegible] మహాసభలో [illegible] వ్యాపిస్తోంది. ఈ అసంతృప్తికి దారితీసిన [illegible] దయాళ్ జీ యొక్క ఉపన్యాసం. కాంగ్రెసు [illegible] లీగ్-హిందూమహాసభ కలిసి జాతీయైక్యత ద్వారా [illegible] సామ్రాజ్యవాదుల "విభజించి పరిపాలించే విధానా"న్ని [illegible] కొట్టాలి. అప్పుడే సామ్రాజ్యవాదుల [illegible]

— కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

19—4—43

"త్వరలో పరిష్కారం అవసరం"

ఇండియా ప్రభుత్వంతరఫున పసిఫిక్ దేశాల సమావేశానికి [illegible] వెళ్ళిన జఫరుల్లాఖాన్ ఇటీవల [illegible] విలేఖరుల యెదుట ప్రసంగిస్తూ ఇలా అన్నాడు: "భారత దేశ సమస్య ఎంత త్వరలో పరిష్కారమైతే అంత త్వరలో పరిష్కరింపబడాలి. [illegible] యుద్ధం ఇలాసాగుతూన్నప్పటికీ దాన్ని పరిష్కరింపవచ్చునని, అమెరికా—కెనడా దేశాల [illegible] స్పష్టంగా తెలియజేశారు. ఇట్టి అభిప్రాయాన్ని ఆస్ట్రేలియా — న్యూజిలెండ్ ప్రతినిధులు [illegible] విస్పష్టమైన అంతఃకరణతో వెలిబుచ్చారు" భారతదేశంపట్ల వైనావారి అభిప్రాయాన్ని వివరిస్తూ, [illegible] జపాను వ్యతిరేకపోరాటం సాగుతూన్న రాజకీయ ప్రతిష్టంభన దాని పరిష్కారానికి [illegible] బ్రిటిష్ ప్రభుత్వ విధానమే ఇందుకు కారణంగా [illegible] ఉన్నారు, జఫరుల్లాఖాన్ తెలియజేశాడు బ్రిటిష్ ప్రభుత్వం తరఫున గులాముగా వెళ్ళిన జఫరుల్లాఖానే [illegible] అంగీకరించక తప్పలేదు. పసిఫిక్ దేశాల ప్రతినిధులు ఇండియావల్ల ఎంత ఆందోళన చెందుతున్నారో స్పష్టమౌతుంది. అమెరికాలో పెర్ల్ బక్ సామ్రాజ్యవాదాన్ని తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశం స్వాతంత్ర్య కాంక్షను బలపరుస్తూ, వ్రాసిన "ప్రపంచమంతా ఒకటి" అనే గ్రంథం 7 రోజులలో [illegible] ప్రతులు అమ్ముడుపోయాయంటే, ఈ ఆందోళన నానాటికి ఎంత వృద్ధిచెందుతోందో విదితమౌతుంది.

"జాన్ బుల్"

"[illegible]" అనే కన్సర్వేటివ్ పార్టీ పత్రిక (లండన్) సహితం ఇలా వ్రాసింది: "మనం భారతీయుల సహకారాన్ని పొందినట్లయితే, మన యుద్ధకృషికి ఎంతలాభం! ఈ విషయంలో మనం ఇతర మిత్రరాజ్యాలతో సంప్రదించటం అవసరం. [illegible]

సోదాలు

కొరిటెపాడులో గుంటూరుజిల్లా రైతు సంఘ కార్యాలయాన్ని ఈ నెల 14వ తారీఖున సాయంత్రం పోలీసులు సోదాచూశారు. కాని, ఆక్షేపణీయమైన దేమీ దొరకలేదు.

కడప

కడపజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యాలయాన్ని యీ నెల 16వ తారీఖున పోలీసులు సోదాచూశారు. ఆక్షేపణీయమైన దేమీ దొరకలేదు. 'ప్రపుల్లవాణి' 'ప్రజాశక్తి' పత్రికలను తీసికెళ్ళారు. ఆఫీసులో ఉన్న వారి పేర్లూ, అడ్రెసులూ తీసికొన్నారు.

కైకలూరు తాలూకా

జాతీయవారం సందర్భంలో కైకలూరు తాలూకాలో ప్రచారం చేస్తున్న కామ్రేడ్స్ కొమ్మారెడ్డి గోపాలకృష్ణయ్య, నరసింహారావు, బ్రహ్మానందరావు మొదలైనవారు వాడపల్లినుంచి వస్తుండగా పోలీసులు వారిని సోదాచూశారు. వారివద్దనుంచి, ప్రజాశక్తి పత్రికనూ, స్టాలిన్, గెరిల్లా, రెడ్‌ఆర్మీ మొదలైన పుస్తకాలనూ, జిల్లామహిళాసంఘ కరపత్రాలనూ, యువజన, రైతుసంఘ సభ్యత్వ పుస్తకాలనూ పోలీసులు తీసికొన్నారు.

ఈవిధంగా పోలీసులు ప్రచారకుల్ని, ప్రజాసంస్థల్ని, చికాకుపెట్టడం స్థానికాధికారులకు తగదు.

కయ్యూరు కామ్రేడ్సు పట్ల సంతాపం

ఉరికంబాలకు బలిచేయబడ్డ కయ్యూరు కామ్రేడ్సు మరణానికి సంతాపం ప్రకటిస్తూ, ప్రభుత్వ [illegible] ధర్యను ఖండిస్తూ, యీ క్రింది సంఘ సమావేశాల్లో తీర్మానాలు గావించబడ్డాయి.

1. కాటూరు మహిళా సంఘం (5-4-43)
2. కృష్ణాజిల్లా యువజన సంఘం (5-4-43)
3. సామర్లకోట విద్యార్థిసంఘం (6-4-43)
4. వల్లూరు యువజన సంఘం (7-4-43)
5. ఏలూరు తాలూకా రైతుసంఘం (8-4-43)
6. గుంటూరు మ్యునిసిపల్‌వర్కర్సు యూనియన్ (10-4-43)
7. ఏలూరు పట్టణ కమ్యూనిస్టుల సమావేశం (11-4-43)
8. గుంటూరు పట్టణ యువజనసంఘం
9. బొంబాయి ఆంధ్ర కార్మికులు (12-4-43)
10. చినపాలెం, దేవేంద్రపాడు, దుగ్గిరాల మహిళాసంఘాలు (13-4-43)
11. అత్కూరు మహిళాసంఘం (14-4-43)
12. ఐదరు తాలూకా రైతుసంఘం

బెంగాల్ రాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది

బెంగాల్ రాష్ట్ర కమ్యూనిస్టు సమావేశం

[illegible]

మహాసభ ప్రారంభం

[illegible]

అభివృద్ధి

[illegible]

తరుచు దండయాత్రభయం ఇతర రాష్ట్రాలకన్నా బెంగాల్‌కెక్కువ. ఇక రాష్ట్రంలోని అధికారవర్గమూ, నిరంకుశత్వాన్నీ అండదేవనచేయి... మరేరాష్ట్రంలోను లేనంత పంచమాంగదళ ఘీశపురుగులు బెంగాల్ రాజకీయాల్లో ఆవరించాయి. ... ఫలితం ఇక్క మరెక్కడాలేదు. కాంగ్రెసు సంస్థ బలహీనత, మత వైషమ్యాలు మెండు. ప్రభుత్వం జాతీయ నాయకత్వం మీద విరుచుకుపడితే పరిస్థితులలాంటి బెంగాలులో అరాజక చర్యలు ఉపాసులేవడానికి ఇంతేంకావాలి!

ఈ ఉపాసుకి అడ్డుపడింది ఒక్క కమ్యూనిస్టు పార్టీయే. ఈ ప్రమాదకర పరిస్థితుల నెదుర్కొని, దేశభక్తులను ఐక్యపరచటానికి కృషి చేయడంలోనే పార్టీ బలపడి అభివృద్ధిపొంద ప్రారంభించింది.

విధ్వంసకచర్యలను అరికట్టడానికి, జాతీయైక్యతను స్థాపించడానికి పార్టీ జరిపిన కృషిఫలితంగా, పంచమాంగదళంవారి ప్రచారం దూరమయింది: వారి దుర్బుద్ధి అంతా బట్టబయలయింది. దేశభక్తులకు, కాంగ్రెసు లీగు ఒడంబడికకు, జాతీయ నాయకుల విడుదలకు, స్వయం నిర్ణయ సూత్ర అంగీకారానికి, పార్టీ జరిపిన ప్రచారం వెంటనే దేశభక్తుల సానుభూతి సహకారాలను పొంద గలిగింది.

పార్టీకృషి ఫలితంగా బెంగాల్‌లో ఒక కొత్త చైతన్యం ప్రారంభమయింది. దానితోపాటు, పార్టీ బలము, సభ్యత్వం ఇదివరకెన్నడూ ఎరుగనంతగా అభివృద్ధి కావడం మొదలయింది.

ఆగష్టులో బెంగాల్ పార్టీసభ్యత్వం 600. 1943 జనవరిలో అది 2000 కు పెరిగింది. ఇప్పుడు 8 వేలు.

బెంగాల్ విద్యార్థి ఫెడరేషన్ ... అయిన జనయుద్ధ అమ్మకం ఆగస్టులో 8000, జనవరిలో 11,600 ఇప్పుడు (మార్చి 18 న) 13,500 కావలసినంత కాగితం వుంటే ఈ సంఖ్య ఇంకా ... పెరగగలదు.

ఈ ప్రజాదరణ ఫలవిషయం, అయా రంగాల్లో మేదే ... అంతే ఇది ఎంతఅభివృద్ధి పొందుతున్నదో స్పష్టమవుతుంది.

మేదేకి ... సభ్యత్వ కోటా రెండు లక్షలు. విద్యార్థి సంఘ సభ్యత్వ కోటా 20 వేలు. మహిళా సంఘం కోటా 20 వేలు.

ఒకవైపు పంచమాంగదళ కుట్రల్ని, ఇంకొకవైపు జపాను బాంబులవల్ల ఏర్పడిన భీకరత్వాన్ని, ఎదుర్కొని జరిపిన కృషిలో పార్టీ ఇలా అభివృద్ధి పొందింది.

విమాన దండయాత్రల్లో

డిసెంబరు, జనవరి, నెలల్లో కలకత్తామీద జపాను బాంబులు కురిశాయి. ప్రజలు బెంబేలెత్తిపోయారు; అంతా అల్లకల్లోలమయింది. ఫ్యాక్టరీలను ప్రేలగొట్టుమని, లేకపోతే విడిచిపెట్టి పారిపొమ్మని, పంచమాంగదళం కార్మికులను రెచ్చగొట్టడం ప్రారంభించింది. నిరంకుశాధికారవర్గం ... అదంతా చూస్తూ ... సమయం దొరికితే కమ్యూనిస్టులమీద విరుచుకుపడటానికి సిద్ధంగా వుంది. అలాంటప్పుడు ఏ ఇతర పార్టీకూడా, ప్రజలకు ధైర్యం చెప్పి, అరాజకాన్నరికట్టి, పరిస్థితులను చక్కబెట్టడానికి ముందుకురాలేదు.

ఒక్క కమ్యూనిస్టుపార్టీయే నడుంబిగించి, ఇందుకు పూనుకుంది. దేశరక్షణకార్యక్రమానికి అత్యవసరమయిన ఆయుధోత్పత్తిని విచ్ఛిన్నం చేయటానికి, బాంబులవర్షం ద్వారా జపానుపాసిస్టులు చేసిన ప్రయత్నాన్ని ఎదుర్కొని, విఫలం చేసింది ఒక్క కమ్యూనిస్టుపార్టీయే. ఆ క్లిష్టపరిస్థితుల్లో పంచమాంగదళాన్ని ప్రతిఘటించి పాలనిచ్చింది. ఉత్పత్తి, విరామంలేకుండా సాగించడానికి కార్మికుల సందడిని సంఘటితపరచడం కృషిచేసింది ఒక్క కమ్యూనిస్టుపార్టీయే. ఈ కృషిలో క్రమేపి కార్మికుల కోర్కెలను సాధించారు; యజమానులు స్వార్థం వదిలిపెట్టేలా చేయ గలిగారు; దేశాన్ని, ఉత్పత్తిని విచ్ఛిన్నం కాకుండా కాపాడగలిగారు.

పార్టీయొక్క దేశభక్తియుత పాత్రను ఆరోజుల్లో ప్రజలు గుర్తించగలిగారు. ఆరోజుల్లోనే, కలకత్తాలో పార్టీ కృషిఫలితంగా అఖిలపక్ష ఆహారసంఘం ఏర్పడింది. అది విచ్ఛిన్న వాదులకు పార్టీ జవాబు. ఆహార సమస్య విషయంలో ప్రజలనందరినీ ఐక్యపరచి, అధికారుల అసమర్థతను దొంగవ్యాపారుల కుట్రలను, అరాజకవాదుల దుండగాలను, ఎదుర్కొనడానికి కృషి చేసింది ఒక్క కమ్యూనిస్టుపార్టీయే అని భవానీసేన్ రిపోర్టు స్పష్టపరిచింది. ఈ కృషిఫలితంగా ఆహార కమిటీలు, ప్రజావాలంటీరు దళాలు, చివరకు జనరక్షసంఘాలు ఏర్పడ్డాయి.

హిందువులను, ముస్లింలను ఐక్యపరుస్తూ, లీగు నాయకులనుఒక్కొక్కరిని కలుసుకొని ఐక్యతయొక్క అవసరాన్ని వారికి నచ్చచెప్పుతూ, పార్టీపని చేయడం వల్ల, ఇప్పటి ఆహారసమస్యను పరిష్కరించుకోవాలంటే జాతీయైక్యత ఒక్కటే మార్గమనే భావం సర్వత్ర వ్యాపించింది. గాంధీజీ విడుదల విషయంలో అసెంబ్లీలో అన్నిపార్టీలు ఏకమవడం, దీనియొక్క రాజకీయ ప్రతిఫలం.

ఇతర రంగాల్లో

భవానీసేన్ రిపోర్టు పూర్తియయిన తరువాత, ఇతర రంగాలను గురించి రిపోర్టులు వచ్చాయి. ట్రేడ్‌యూనియన్ రిపోర్టును బట్టిమాస్తే, బెంగాల్ పార్టీలో అన్ని రంగాలకన్నా బలహీనమైన రంగం కార్మిక రంగమని స్పష్టమయింది దీన్ని త్వరలో బలపరచుకొవకపోతే, ఈ బలహీనత చాల ప్రమాదం కలిగించక తప్పదు.

కిసాన్‌రంగం ఇదివరకెన్నడూ ఎరుగని విజయాలను కొన్ని సాధించింది. ఈ ఏడు కిసాన్‌సభ సభ్యత్వం 84,000 మించింది. ఇంత సభ్యత్వం బెంగాల్ చరిత్రలో ఎరుగం. వచ్చే సంవత్సరానికి 8 లక్షల సభ్యులను చేర్పించడానికి నిశ్చయించుకున్నారు. బెంగాల్‌లో మొత్తం 26 జిల్లాలు. వీటిలో కొండప్రదేశమైన దార్జిలింగు జిల్లా తప్ప మిగతా అన్ని జిల్లాల్లోను, పత్రమంగా ఏర్పడిన జిల్లా కిసాన్ కమిటీలున్నాయి.

బెంగాల్ పార్టీలో, వయసులో అన్నిటికన్నా చిన్నది మహిళా ఉద్యమం. చిన్న వయసే అయినప్పటికీ, ఎర్రజెండా క్రింద ఈ ఉద్యమం పొందిన అభివృద్ధి అద్భుతం. పట్టణాల్లోను పల్లెల్లోను మధ్య తరగతి, కార్మిక, కర్షకవర్గ స్త్రీలను ఈ ఉద్యమం విస్తారంగా ఆకర్షిస్తుంది. కర్షకస్త్రీలు కిసాన్ సభల్లో చేరుతున్నారు.

మహిళా సంఘాల్లో ఆరువేల స్త్రీలు చేరారు. 8000 కిసాన్ స్త్రీలు కిసాన్ సభల్లో చేరారు. 17 వ తేదీన కలకత్తాలో జరిగిన అయిదువేల స్త్రీల ఆకలి యాత్రను చూచినా, మేదేకి మహిళా ఉద్యమం 20 వేల సభ్యత్వం కోటా వేసుకోవడం చూచినా, ఈ రంగం ఇంకా ఎంతఅభివృద్ధి పొందగలదో తెలుస్తుంది.

ఈనాడు బెంగాల్‌లో సుమారు 600 మంది స్త్రీలు పార్టీ సభ్యులుగానో, లేకసానుభూతిపరులుగానో ఉండి పనిచేస్తున్నారు.

ప్రధాన సమస్య

ఇలాంటి అమోఘ ఫలితాలను, ప్రజాసంఘటనను, సాధించి, బెంగాల్ రాష్ట్రపార్టీ సమావేశం జరిపింది. ఈసమావేశం జరపడంలో బెంగాల్ రాష్ట్ర కమిటీ యొక్క ముఖ్యోద్దేశం, ఈవిజయాలనన్నిటినీ పర్యాలోకించడం కాదు. రాష్ట్రంలోని నిరంకుశాధికారవర్గంయొక్క ఉత్పత్తిని ఎదుర్కొని, ఆహారసమస్యను పరిష్కరించి, జపాను ప్రతిఘటనను బలపరచగల జాతీయైక్యతను రాష్ట్రమంతటా స్థాపించుట కొరకు స్పష్టమయిన విధానాన్ని ఆలోచించడానికే ముఖ్యంగా సమావేశం జరిగింది

సమావేశంలో ప్రవేశపెట్టిన రాజకీయతీర్మానం ఈ పనిచేసింది. బెంగాలులో ఐక్యతకు, నిరంకుశాధికార వర్గపు ఆటలను సాగనీయకుండా చేయడానికి, మొట్ట మొదట జరగవలసింది, అన్ని పార్టీలు కలిసిన మంత్రివర్గాన్ని స్థాపించడమే అని ఈ తీర్మానం స్పష్టపరిచింది.

సమావేశంలో ఈతీర్మానాన్ని ఆమోదించిన సమయంలో హక్కు మంత్రివర్గం ఉంటుందా పోతుందా అనేస్థితిలో వుంది. అధికారిగిన గవర్నర్ నాల్గేనే ... ర్నరు ఆ మంత్రి వర్గాన్ని గెంటివేశారు. ... మంత్రివర్గపు బలహీనతను అవకాశంగా తీసుకొని నిరంకుశ అధికారవర్గం, అంతవరకు తన ఇష్టంవచ్చినట్టు ఆటలాడింది. అన్నిపార్టీలకు ఐక్యత కుదిరి, అన్ని పార్టీల మంత్రివర్గం ఏర్పడితేనేగాని బెంగాలుకి ... వుండదన్న విషయం నానాటికి స్పష్టమయింది.

ఇటువంటి ఐక్యతతోనే నిరంకుశ పాలక వర్గాన్ని ఎదుర్కోవాలి గాని, సమయం చిక్కిందికదా అని ఏపార్టీకాపార్టీ అధికారంకోసం ప్రయత్నించరాదని, పార్టీ తీర్మానం హెచ్చరిస్తుంది. ... ఐక్యత కుదుర్చుకొని, జాతీయపార్టీలుకూడా ఐక్యతకై ... చేయవలసివుందని. ఈతీర్మానం బెంగాల్ ప్రజలకు ... శంఖారావం.

నిర్మాణ రంగం

ప్రజల్లో ఇలా పెరుగుతున్న పార్టీ పలుకుబడికి తగినట్లుగా పార్టీని ఎలా పెంచడం అనేది పార్టీ ... విషయంలో ముఖ్యమయిన సమస్య. పార్టీని ప్రజా పార్టీగా పెంపొందించవలసిందని పార్టీ కేంద్ర కమిటీ సెప్టెంబరు సమావేశంలో అన్నిరాష్ట్రాలకు ... చ్చింది. బెంగాల్‌రాష్ట్రీ సభ్యత్వం 800 నుండి ... లకు పెరిగింది. అయినప్పటికీ పార్టీసభ్యులను చేర్పు కానివిషయంలో, మొదటినుంచీ అదారంగా వస్తున్న ఆటంకాలవల్ల, మంచి ఉత్సాహవంతులు ... పార్టీలోకి రావడానికి వీలులేకుండా వుండేది. ఇందువల్ల బెంగాల్ సమావేశంలో, పార్టీ సభ్యత్వానికి అనవసర ఆటంకాలన్నిటినీ రద్దుచేసి, అర్హత ఉండి, సేవచేసిన వారందరికీ సభ్యత్వ అవకాశాలు కలిగించడానికి నిర్ణ యించారు.

దీనితో పార్టీ సత్వర అభివృద్ధికి ఆటంకా లన్నీ తొలగిపోయాయనవచ్చును. మేడేనాటికి పార్టీ సభ్యత్వాన్ని 5000 లకు పెంచడానికి కార్యక్రమం వేసుకున్నారు.

ప్రతిపార్టీ సెల్లుకూడా ఒక పఠనసంస్థగా పని చేయాలని, ప్రతిపార్టీ యూనిట్ కు కార్యశక్తి వుండాలని, కాలమంతా పార్టీపనికి వినియోగించేవారి సంఖ్య నాలుగింతలు ఎక్కువగా పెరగాలని, ప్రతిజిల్లాలోను పార్టీ సాహిత్యం అమ్మకానికి తగిన ఏర్పాట్లు జరగాలని, విప్లవవాద చందాదారుల సంఖ్యను ... నిర్ణయాలు జరిగాయి.

ఎన్నికలు

రాజకీయ నిర్మాణ తీర్మానాలపై ముగిసిన తరువాత, కొత్త రాష్ట్రకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొత్త కమిటీసభ్యులు, కామ్రేడ్స్ ముజఫర్ అహమ్మద్, మోనీ, భవానీసేన్, నరేన్ ముఖర్జీ, సోమనాథ్, నేపాల్‌నాగ్ గార్లు.

త్వరలో జరుగబోయే అఖిలభారత సమావేశానికి పదిమంది ప్రతినిధుల్ని ఎన్నుకున్నారు.

ర్యాలీ

కడపటి రోజున (21 వ తేదీ) పార్టీ ర్యాలీ జరిగింది. పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, కలిసి మూడువేలమంది దీనిలో పాల్గొన్నారు. కామ్రేడ్ రణదివె దీనికి అధ్యక్షత వహించారు.

బెంగాల్ సమావేశానికి, కాంగ్రెసు పార్టీ పార్లమెంటరీ పార్టీ తరఫున కిరణ్‌శంకర్‌రాయ్ ఒక సందేశాన్ని పంపారు. ముస్లిం నాయకుడు, రెజ్వేటివ్ ... సభ్యుడు, అయిన మౌలానా హుసేన్, సమావేశంలో మాట్లాడి అభినందించాడు.

21 వ తేదీ ర్యాలీతో సమావేశం ముగిసింది. ఈ సమావేశం బెంగాల్‌పార్టీ చరిత్రలోను, ప్రజా జీవితంలోను, ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుం దనడానికి సందేహంలేదు.

(మిగతా 7 వ పేజీలో)

ఆహారపదార్థాలకై ప్రజాసమీకరణ

... కొత్త బియ్యం దొరకకుండా ... కష్టపడుతున్నారు. ప్రజలలో మరీ తీవ్రఅలజడి ... తెరిచిన తరువాత చంద్రగిరి సబ్‌కలెక్టరు ... 2 వేల ... సమూహాలుచేసి ఒక ... బియ్యపుడిపో తెరవాలన్నారు ... అప్పటికి ప్రజలు సుమారు 400-500 వస్తారు. కాని, అప్పుడు 3 మూ ... ఒక కుటుంబానికి 1 ... 10 మంది గల కుటుంబమునకు: ఒకటిన్నర వడ్డ బియ్యం ఒక రోజుకంతా ఎక్కడికి సాలుతుంది? అదిన్నీ అందరికీ దొరకదు, ప్రజలు యినపగేటుల దగ్గర ... పోలీసులు వారిని వద్దు ... లాఠీతో బాదేవారు. స్త్రీలను చిత్రంగా ... కేవలం కొంత కాలిచేవారు ... దౌర్జన్యాలు చేసేవారు. ఇందులో ... యుద్ధం జరిగేది. కాని ఇప్పుడు ... శ్రద్ధతీసుకున్నది ... ముగ్గురు వాలంటీర్లతో కలిసి కామ్రేడ్ దశరథరావు ఒక వాలం ... చేయడం మొదలెట్టాడు. వాలంటీర్ల ... పోలీసులు రావడం ... కొంతవరకు ప్రజలలో త్రొక్కిస ... పూర్వం పోలికే ... సాగటంలేదు. కాని చాలినంత బియ్యం వుంటే గాని శాంతంగా పంపకం జరగటానికి ఇంకా ... 150 సంవత్సరాల యిల్లు యిల్లు తిరిగి సమూహాలు చేశారు. అంతేకాదు ఆ యింటికి కావలసిన వస్తువుల సంఖ్యకూడా తీశారు. ఒక ఆహారకమిటీ కూడా యేర్పాటు చేయబడింది. ఆ యిండ్లలోని పిల్లలు, పెద్దలు బియ్యం, రాగి, నిప్పు పెట్టెలు. కిరసనాయిలు వాటానికి, వీటి అవసరం వారి ఆదాయంతో సహా రిపోర్టు తయారుచేయబడింది. పై పరిధారములో ప్రతిరోజు క్రమంగా వచ్చి పనిచేయుటకు గాను యిద్దరు వాలంటీర్లు ముందుకొచ్చారు.

కడప

జిల్లా మొత్తంపైన పరిస్థితులు చాలా దుర్భరంగా ఉన్నాయి. కొడూరుపిర్కాలో పేదప్రజలు 1 లేక 2 రూపాయలు తీసుకొని గింజలకుగాను 15, 20 మైళ్ళ వరకు (పుల్లంపేట, రాజంపేట) ప్రయాణం సాగిస్తూ ఉన్నారు. కొందరు గెనుసు గడ్డలు (Sweet Potatoes) తిని ప్రాణాలు నిలుపుకొనుచున్నారు.

కడప టౌనులో స్త్రీలకు, బలహీనులకు గింజలు చిక్కవు. వందలకొలదిప్రజలు దినమంతా వేచి, కడకు వృధాగా యిండ్లకు పోవుచున్నారు. ఆశతో డిపోలకడకు వెళ్ళటం, గింజలకు బదులుగా పోలీసు లాఠీలతోపుళ్ళతో వెనక్కురావడం, జరుగుచున్నది. ఆహారసమస్యా పరిష్కారంలో కమ్యూనిస్టు పార్టీ, ముస్లింలీగు, రైతు సంఘము యేకీభవించాయి. కామ్రేడ్ పి. నరసింహా రెడ్డి, పార్టీ ఆర్గనైజరు కడపజిల్లా. షా. అలంఖాన్ ముస్లింలీగ్ నాయకుడు. యన్. వరదారెడ్డి సెక్రటరీ జిల్లా రైతుసంఘం, ముగ్గురు కలిసి జిల్లా కలెక్టరుగారి వద్దకు వెళ్ళి (8-4-43) పరిస్థితులన్నియు చెప్పి, టౌనులో యెక్కువ డిపోలు తెరవాలని, వాటిని దిన మంతా తెరచియుంచాలని, సరుకు అంతా బహిరంగముగా వుంచి అమ్మాలని, పబ్లిక్ ఆహారసంఘమొకటి యేర్పరచాలని, ఆసంఘానికి డిపోలను తనిఖీ చేసే అధికారముండాలని, వాలంటీర్ల సహాయాన్ని అంగీకరించాలని, తిండిదొంగలను అరికట్టాలని, చిల్లరవ్యాపారస్తులకుకూడా రైటెన్సులిచ్చి బియ్యం అమ్మించాలని, కోరారు.

వీటికి సమాధానంగా, త్వరలోనే 6 డిపోలను తెరిపిస్తానని, తిండిదొంగలను జాగ్రత్తగా గమనిస్తానని, డిపోలను హఠాత్తుగా తనిఖీచేస్తానని (Surprise Visits) చెప్పారు.

కాని, పబ్లిక్ ఆహారసంఘాన్ని, వాలంటీర్ల సహకారాన్ని, చిల్లరవ్యాపారస్తులకు పిరిమిగా రైసెన్సులు నిరాకరించారు.

తిరువూరు తాలూకా

కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకాలో 90 గ్రామాలకి 6 చోట్ల మాత్రమే రైసెన్సులు యివ్వబడి కిరసనాయిలు అమ్మకం జరుగుతోంది. అందుచేత ప్రజలు విపరీతంగా కష్టపడుతున్నారు. ఈ సమస్యను జయప్రదంగా పరిష్కరించుటకు తాలూకా రైతు సంఘం వాళ్ళుపూనుకొని, ప్రజలచేత ప్రభుత్వానికి విజ్ఞప్తులు పెట్టించి, ఇంకొక 15 ప్రదేశాలలో అమ్మకం జరిగేటట్లు రైసెన్సులు తెప్పించారు. తాలూకా కేంద్రమైన తిరువూరులో కిరసనాయిల్ సప్లయి వుండినీ, షాపుకారు ప్రజలకు సరిగా పోయకపోవుటచేత ప్రజలు గుంపులుగా గూడటం ఎక్కువై, చాలమంది వూరికే తిరిగి వెళ్ళిపోవలసి వచ్చేది. రైతుసంఘ ప్రతినిధులు తహశీల్దారువద్దకువెళ్ళి ప్రజలకందరికి కిరసనాయిల్ సరిగా సప్లయి అయ్యేటట్లు షాపుకారుమ ఒత్తిడి చేయవలసిందనీ, సరిగా పంపకం జరిగేటట్లు చూస్తామని చెప్పారు. తహశీల్దారు ఒప్పుకున్నారు. ఆరోజునే రైతుసంఘ ప్రతినిధులు ప్రజలనువరుస కిరసనాయిల్ సరిగా పోయింద్రారు. ... జనసమ్మర్దంఎక్కువై, ఒకపోలీసువాని ఒక కామ్రేడుకు దెబ్బకూడా తగిలింది. ఆ అనుభవంమీద కామ్రేడ్సు కార్డుపద్ధతిని అమలుజరిపారు. రైతుసంఘ ఆఫీసులో కార్డులు యివ్వడం, షాపుకారుకొట్టుదగ్గర ఆకార్డులు యిచ్చి ప్రజలు కిరసనాయిల్ పోయించుకోవడం. ఇప్పుడు జరుగుతోంది. వలంటీర్లు ఆఫీసువద్దా, కొట్టు వద్దాకూడా నిలబడి ప్రజలను సర్దుతూ, ఏగలాటా లేకుండా ప్రజలందరికీ కిరసనాయిల్ అందేట్లు చూస్తున్నారు.

గ్రామ బాలసంఘ ప్రథమ సమావేశము

... -43 వతేదీన సాయంత్రం 7 గంటలకు ... గ్రామ బాలసంఘ ప్రథమ ... కామ్రేడ్ ... అధ్యక్షతను జరుపబడెను. సమావేశమునకు సుమారు 40 ... బాలబాలికలు హాజరైరి.

మొదట అందరు కలిసికట్టుగా నిలబడి ... కామ్రేడ్సు ... ప్రదమను మొదలయిన గీతములను పాడిరి.

... అధ్యక్షుడు, జిల్లా సభ్యులు ... ముఖ ... బాలికలకు అర్థమగునట్లు చెప్పిరి. అందరు ... అభినందనలు; కార్యక్రమం ... ఏకగ్రీవముగా ఆమోదించి, ... తీర్మానము చేసిరి.

... అయినతర్వాత ... గ్రామ సంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా, ఏకగ్రీవంగా ... కావిరి.

అధ్యక్షుడు: మండవ కృష్ణారావు

కార్యదర్శి: వాడ్రే విజయభాస్కరరావు

★

సవరణ

7-4-43 వ తేది 'ప్రజాశక్తి' లో ఏలూరు ... రైతుసంఘం ఎన్నికల కిర్లకల్లి డ. వందిగామ ... కాలో 'అధ్యక్షులు - పాడువల్లి సుబ్బారావు' అని ... ఇది పొరపాటు - 'అధ్యక్షులు - పాడువల్లి ... రామయ్య' అని చదవాలి.

14-4-43 వ తేదీ పత్రిక, 7 వ పేజీలో ... కాలములో, రాపోలు తాలూకా రైతుసంఘ అధ్యక్షులు ... కవుమూరి రంగరాజుగారని ప్రచురింపబడినది ... పొరపాటు. అధ్యక్షులు శ్రీ మన్న నారాయణరావు గారని చదవాలి.

వివిధపక్షదేశభక్తుల విజ్ఞప్తులు

... అనంతరం జరిగిన సంఘటనలు తిరిగి ఆలోచించుటకు అవసరం ఏర్పడింది. మహాత్మా గాంధీగారు ... విషయం, ఆయన వైస్రాయికి వ్రాసిన ఉత్తరములలో బయటపెట్టారు. ఇంకా ఆహార సమస్య పరిష్కరించుటకు, జాతీయప్రభుత్వం స్థాపించుటకు, ... ఐక్యత అవసరాన్నిగూడా వెల్లడించారు ... స్వాతంత్ర్య పోరాటం ఒక్క జాతీయ ప్రభుత్వమే చేయగలదు, పైది ఆలోచించుటకు కాంగ్రెసు నాయకుల కలవాలని చెప్పారు. బయటవున్న కాంగ్రెసు ... ఖ్యాదార్ఢ్యత పడింది. ... మనదేశాన్ని కాపాడుకొనవలెనంటే, జాతీయ నాయకుల విడుదలకై జరుగుతున్న ఆందోళనల్లో పాల్గొనాలి. అన్ని జాతుల ప్రజలను సమీకరించాలి.

మనం అన్నిజాతుల ప్రజలయొక్క స్వయం నిర్ణయ హక్కును గుర్తించాలి. గుర్తించుటద్వారానే అందరిని ఆందోళనకి తీసుకొచ్చి, జాతీయ నాయకత్వాన్ని విడిపించుకొన గలుగుతాం. ఐక్యతతో, అన్ని పార్టీలు (కాంగ్రెసు, లీగు మొదలైనవి) గలజాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరుచుకొని, జపాన్ వ్యతిరేక పోరాటాన్ని సాగింపుదాం. అందువల్ల, సోదర దేశభక్తులందరు ... నిర్ణయ హక్కును ... జాతీయ నాయకుల విడుదల ఉద్యమం ... మహాసమ్మతియు ... మొదలుగాగల వారిని సమీకరించి జాతీయనాయకులను విడుదల చేయించుదాం. ... జాతీయ ప్రభుత్వం ఏర్పాటుచేసుకొని ... ముందుకు తీసుకువెళ్ళుదాం. లేకపోతే దాస్యం తప్పదు. కాబట్టి అందరం జాతీయనాయకుల విడుదల ... ఇతరపార్టీలతో చేతులుకల్పి పనిచేద్దాం.

కాపు వెంకటరెడ్డి, బి. ఏ.

గుంటూరుజిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుడు.

ముస్లింలీగు ప్రముఖుని విజ్ఞప్తి

ఫాసిస్టుదుండగీండ్రు మన దేశమును జయించు నుద్దేశముతో, బాంబులవర్షం కురిపించి ప్రజలను భీతావహుల చేయుచున్నారు. ఇట్టి క్లిష్టపరిస్థితులలో కాంగ్రెసునాయకులు కారాగారములలో నుండుటవలన మన కష్టములు ద్విగుణీకృత మైనవి ఆహారపదార్థముల ధరలు నానాటికి విపరీతముగా పెరిగిపోతున్నవి. దేశమంతటా క్షామపిశాచము తాండవ మాడుచున్నది. ఇట్టి పరిస్థితిలో, బ్రిటిష్‌ప్రభుత్వము భారతదేశముకొని అనైక్యతను ఆధారముగా చేసుకొని, ముస్లింలీగ్ కోరిన జాతీయప్రభుత్వము నివ్వ నిరాకరించినది. పరిస్థితు లంతకంతకు కాకుమారగుచున్నవి. ఒకవైపు ఫాసిస్టుదారుణాలు, రెండవవైపు ఆహారసమస్య. మన జాతులను సర్వనాశనము చేసి, విషమపరిస్థితికి దారి తీస్తున్నవి. కాబట్టి, ముస్లిం సోదరులమైన మన కర్తవ్యము; దేశమును శత్రువునోట బడకుండా కాపాడుకొనుటయే కర్తవ్యము. అంటే, మనము వెంటనే కాంగ్రెసు నాయకుల కారాగార విముక్తికొరకు పాటుబడాలి. ఈఆందోళనలో పాల్గొనాలి మనమందరము హృదయ పూర్వకముగా ఏరోజు ఆందోళనకు పాల్గొంటామో, ఆరోజే బ్రిటిష్‌ప్రభుత్వం నాయకులను విడుదల చేయక తప్పదు. ముస్లింజాతుల స్వయంనిర్ణయ హక్కును కాంగ్రెసు గుర్తించకపోవుటకు అంతకంటే వీలులేదు. ముస్లింలీగ్, కాంగ్రెసు చేతులు కలపాలి. ఇట్టి ఐక్యతద్వారానే జాతీయప్రభుత్వాన్ని స్థాపించ గలుగుతాము, ఆహారసమస్యను పరిష్కరించుకో గల్గుతాము; ఫాసిస్టు పిశాచములను నాశనము చేయగల్గుతాము; ధాన్యవిమోచన పొందుతాము.

ఈరోజు ముస్లింసోదరుల మందరము కలిసి జాతీయనాయకుల విడుదలసమస్యా వుద్యమములో పాల్గొనుట లీగ్ నాయకుడైన ఖాయిదె ఆజం జిన్నా గారిని గూడా కాంగ్రెస్ నాయకుల విడుదలకొరకు ప్రయత్నించమని కోరుట, మన ముఖ్యకర్తవ్యములు.

షేక్ అబ్దుల్ నబి.

పట్టణ ముస్లింలీగ్ కార్యదర్శి, నర్సారావుపేట.

ఆర్యసమాజ నాయకుని ప్రకటన

గాంధీజీ 21 రోజులు ఉపవాసదీక్ష పూనారు. అప్పుడు వైస్రాయి కార్యవర్గసభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. శ్రీమాన్ రాజగోపాలాచారి, సర్ సప్రూ మొదలైన నాయకులు, భారతసమస్యను పరిష్కరించుటకు విశ్వ ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ భారత రాజకీయ పరిస్థితులన్నీ అలాగే ఉండిపోయింది.

నేడు అనేక క్లిష్టసమస్యలు మనల్ని ఎదుర్కొంటున్నాయి.

(1) తినటానికి తిండి, కట్టటానికి బట్ట, కరువై పోయాయి.

(2) బ్రిటిషు ప్రభుత్వం మనదేశంయెడల చాలా ఉదాసీనంగా వుంటోంది.

(3) ఫాసిస్టుదేశాల దురాక్రమణ భయం హెచ్చుతోంది.

(4) ఒక విశృంఖలమైన, సుస్థిరమైన, ... శక్తుల విషప్రచారాల ద్వారా ... జరుగుతున్నారు.

(5) మహాత్మా గాంధీ, పండిత నెహ్రూ, సర్దార్ పటేల్, రాజేంద్రప్రసాద్‌లాంటి మన నాయకులు, ... దేశభక్తులూ జైళ్ళలో ... న్నారు.

హిందూ ముస్లిం సామరస్యమూ, కాంగ్రెసు లీగుల ఒప్పందం ... ఏర్పడి, జాతీయప్రభుత్వం మన చేతుల్లోకి వచ్చేంతకాలమూ, మన దేశ సమస్యలను పరిష్కరించే అధికారం మనకు లేనంతకాలమూ, యీ క్లిష్ట సమస్యలు పరిష్కరింపబడజాలవు.

ఇందుచేత, నెహ్రూ గాంధీజీ మొదలగు నాయకుల విడుదల అవసరం ఎంతో ఉంది. మన దేశంలోనూ, ఇతరదేశాల్లోనూ కూడ కాంగ్రెసు నాయకుల్ని విడుదల చేయాలని ఒత్తిడి చేయబడుతోంది. అయినా ప్రభుత్వం తన పంతం వదలటంలేదు. ఇంతేకాదు. బయట వున్నటువంటి భారతనాయకులకు; జైళ్లలో బంధింపబడియున్న నాయకుల్ని సందర్శించటానికి కూడా అవకాశం యివ్వటంలేదు.

ఇలాంటి సందర్భంలో, మహాత్మా గాంధీ విడుదల కోసం మన శక్తి నంతటినీ కేంద్రీకరించటమే మన ప్రధాన కర్తవ్యం. అప్పుడే మనదేశపు రాజకీయవాతావరణం బాగుపడుతుంది అప్పుడే మనం స్వాతంత్ర్యానికి చేరువలోకి రాగల్గుతాం.

ఇట్లు.

పండిత మదనమోహన్ విద్యాసాగర్: తెనాలి.

(ఆంధ్రరాష్ట్రంలో ప్రముఖ ఆర్యసమాజ్ ప్రచారకుడు)

యుద్ధ సమీక్ష

- ప్రజాపక్షంలో దాగియున్న
- విఘాతశక్తులను పారద్రోలండి!

[illegible]

ఆస్ట్రేలియా

[illegible]

విద్రోహ శక్తులు

[illegible]

ఫ్రెంచి ఐక్యత

[illegible]

ట్యునీషియా

[illegible]

ఫోలండు తగాదా

[illegible]

ప్రస్తుత పత్రికలలో

[illegible]

"రోజులు పోయినకొద్దీ స్వరాజ్యం ఎనేక కొత్తమార్పులు వస్తాయి. వాటిని మనం జాగ్రత్తగా చక్కదిద్దాలి"

19—4—1943.

పుగాకు పన్ను - చిన్న వర్తకుల గోడు

మార్చి నెలాఖరులో మా జిల్లా (ప. గోదావరి) యందలి పుగాకు వర్తకు లనేకమంది అమ్మకపు పన్ను చెల్లించడానికి ఆఫీసులకు వెళ్ళారు. కేంద్ర ప్రభుత్వం మార్చి నెలలో పుగాకుమీద కొత్తగా పన్ను విధించ సంకల్పించుటచే, పల్లెలనుండి పోయిన ఈచిన్న వర్తకులవద్ద పన్ను జమకట్టుకోకుండా, అధికార్లు ఇళ్ళకు తిరిగి పంపివేశారు. మార్చి నెలాఖరున ఎంత సరుకు నిల్వ ఉన్నదీ - నెలలో ఎంత అమ్మినదీ, కాలమ్సు నింపివంపవలసిందిగా కొన్ని ఫారమ్సు జవాన్ల ద్వారా పంపించారు. ఆ ఫారమ్సు అయినా అందరికీ అందలేదు. అవి పూర్తిచేసిన తరవాత ఎవ రెవరికి ఎంత పన్ను విధించేదీ నిర్ణయించబడేవరకు అమ్మకాలు ఆపుచేయవలసిందని ప్రభుత్వోద్యోగులు ఉత్తరువు జారీ చేశారు. రెండు మూడు రోజుల తరవాత ప్రభుత్వం పోస్టుద్వారా రు. 6 ల స్టాంపులు పంపి, ఆ పన్ను నిమిత్తం దరఖాస్తులు వ్రాసి పంప వలసిందని తెలియజేసింది.

కొత్తగా విధించబోయే పన్ను పేను పుగాకుమీద పుట్టికి రు. 60 అవుతుంది. ఇదైనా పుగాకుయొక్క రకాన్ని బట్టికాదు; తూకాన్నిబట్టి. అదన్నర చెత్త పుగాకైనా రు. 60 పన్ను చెల్లించుకోవలసిందే.

ఇదివరకే చిన్న వర్తకులంతా తమకున్న కొద్ది [illegible]

[illegible]

రాయలసీమలో

క్షామ నివారణకు వివిధ పార్టీల ఐక్యత

అనంతపురంజిల్లాలో కరువు పరిస్థితి చాలా తీవ్ర రూపం దాల్చింది. పంటలు బొత్తిగా పండనేలేదు. [illegible] పశువులకు మేతలేదు. కూలి [illegible] గింజలు దొరకటంలేదు. రైతులూ, కూలీలూ కరువు బాధతో అలమటించిపోతున్నారు.

[illegible] సహాయపడుటకుగాను అనంతపురం జిల్లాలోని వివిధపార్టీల ప్రముఖుల సమావేశం అనంతపురంలో యీనెల 4 వ తేదీని జరిగింది. ఈ సమావేశాన్ని జిల్లా కాంగ్రెసునాయకులు శ్రీ ఏ. చిదంబర రెడ్డిగారూ, జిల్లా ముస్లిం లీగ్ కార్యదర్శి డాక్టర్ అలీ గారూ, జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కామ్రేడ్ [illegible] ఏర్పాటు చేశారు. వివిధ పార్టీల ప్రతినిధులు యీసమావేశానికి హాజరయ్యారు. రావు బహద్దూర్ యం. లక్ష్మీనారాయణగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లాలో కరువు నివారణకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కూలీలకున్న కష్టాలను తొలగించుటకు ప్రయత్నించాలని, అవసరమైనచోట్ల ప్రభుత్వానికి కరువుపనులను ఏర్పాటు చేయించాలని, [illegible] కూలి చాలక అవస్థపడుతున్న కూలీలకు విరాళాలు వసూలుచేసి సహాయపడాలని [illegible] తీర్మానించారు.

[illegible] కరువుకమిటీవారు జిల్లా కరువుకమిటీ వారికి విరాళాలివ్వాలని కోరారు ఆంధ్రదేశంలోని [illegible] యీకరువు నివారణకై [illegible]

[illegible]

చేయలేదు. కంట్రోలు ధరలకు నాల్గోవంతు సరుకు మాత్రమే విడుదలయింది. మిగిలినదంతా దొంగమార్కెట్టుకు పోయింది. అందువల్ల సామాన్య ప్రజలంతా రాగిగంజితోనే పొట్టలు నింపుకొన్నారు. మార్చి ఆఖరురోజుల్లో పరిస్థితులు మరీ విషమించాయి. కూలి చేసుకొని జీవించే 60 కుటుంబాలు వస్తూఉన్నారు. గింజలకోసం పీపీపీ తిరిగారు. కలెక్టరు దగ్గరకు పోయి గింజలిప్పించమని అడిగారు. ఏప్రిలు మొదటి తేదీన 60 మూటల బియ్యం తెప్పించారు. కామ్రేడ్సు డి. సీతారామయ్య, ఆర్. నరసింహారెడ్డి, దక్షిణామూర్తి, నాగరాజు, వెంకోబరావుగార్లు ఆ బియ్యాన్ని ప్రజలకు సక్రమంగా అందేటట్లు కృషిచేశారు.

ఈ కరువు నివారణకై కృషి చేయటానికి పౌరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఆహార కమిటీని ఏర్పరచారు. ఆహార కమిటీద్వారా వివిధ తరగతుల ప్రజలను ఐక్యపరచి డిప్యూటీ కలెక్టరువద్దకు రాయబారం వెళ్ళారు. కలెక్టరు ఈ ఆహార కమిటీకి పూర్తిగా సహాయపడతా నన్నారు. ఈ విధంగా ఆహార సమస్యపై వివిధ ప్రజలను ఐక్యపరచి, ప్రజల ఇబ్బందులను తీర్చుటకు మదనపల్లిలో చక్కటి కృషి కొనసాగించబడుతోంది.

కంభంతాలూకాలో రైతుసంఘాలకృషి

కర్నూలుజిల్లా కంభంతాలూకాలో రైతుసంఘాలు రైతుల యిబ్బందుల్ని తీర్చుటకై ఆదర్శకృషికొనసాగిస్తున్నాయి.

కృష్ణంశెట్టిపల్లి గ్రామానికి వచ్చే కిరసనాయిల్ చుట్టుప్రక్కల ఎనిమిది గ్రామాలకు పంచవలసివుంది. ప్రజలు కిరసనాయిల్ దొరక్క అవస్థపడుతుంటే ఆ గ్రామ రైతు సంఘంవారు రేషన్ కార్డులు ఏర్పాట్లుచేసి, అందరికీ సక్రమంగా అందునట్లు చేస్తున్నారు.

రాజుపాలెం లో కూడా ఇలాగే రేషనింగ్ కార్డులు ఏర్పాటుచేసి, ఎప్పుడు వచ్చినాసరే కోటా ప్రకారం కిరసనాయిల్ సప్లయిచేసే ఏర్పాట్లు చేశారు.

తురుమెళ్ళ లో స్థానిక రైతు సంఘంవారు విరాళాలు వసూలుచేసి, బీదప్రజలకు ధాన్యం చౌకధరకు అందచేస్తున్నారు.

మధారువల్లె గ్రామం దగ్గర ఉప్పుచేసి కొంటున్న కూలీలను బెదరించుచున్న పోల్లు జవాన్లపై డిప్యూటీ కలెక్టరుకు ఫిర్యాదుచేసి, కూలీలపై బెదరింపులు లేకుండా చేశారు.

పుల్లలచెర్వులో చిన్న దుకాణదార్లను, వ్యాపారస్థులనూ సమావేశపర్చి, జొన్నలు రూపాయికి ఆరు శేర్లూ, రాగులు ఏడు శేర్లూ, కొర్రలు ఏనిమిది శేర్లూ, ఇచ్చు ఏర్పాట్లు చేశారు.

ఆదర్శ సాంప్రదాయాలు

వివాహసమయాలలో కేవలం సంగీత వాయిద్యాలతోను, పాటకచేరీలతోను, భాను కలాపాలతోను, కాలంగడిపే రోజులు గడిస్తున్నాయి. నేడు దేశంలో యేర్పడిన రాజకీయ ప్రతిష్టంభననుగురించి, ప్రజల కర్తవ్యాన్నిగురించి, కమ్యూనిస్టులు పెండ్లిసమయాలలోకూడా ప్రచారం చేస్తున్నారు.

అది ఏలూరు తాలూకాలో కొక్కిరపాడు అనే గ్రామం 28-3-43 వ తేదీని శ్రీ కట్నేని లక్ష్మీనవా, నందరావుగారికి వివాహం జరిగింది ఆరోజు ఉదయం స్థానిక కమ్యూనిస్టులు చిత్ర విచిత్రవేషాలతో గానం చిన పాపిస్టువ్యతిరేక ప్రచారం పెండ్లిపెద్దల్ని, గ్రామస్థుల్ని, ముగ్దులజేసింది. మధ్యాహ్నం భోజనాలమూక నాయుడుగూడెం కామ్రేడ్సు "ప్రజాయుద్ధం" అనే బుర్ర కథ చెప్పారు. శ్రీ నాసిరెడ్డి హనుమాయమ్మగారు కార్మిక గేయాలు పాడి, ఏక్కుట రాజకీయోపోదిచెప్పారు. సుమారు 800 మంది ప్రజలు తాము నిర్వహించవలసిన కర్తవ్యాన్నిగురించి తెలుసుకున్నారు. "కమ్యూనిస్టు పార్టీని భా" అనే పుస్తకం పాటకు పెట్టగా రు. 4 వచ్చింది పార్టీకి విరాళంగా వచ్చిన గుండీలు సహితం 0-8-0, 1-0-0 వంతున పాట పాడారు. స్త్రీలు రు. 50, పురుషులు రు. 25-2-0, పార్టీకి విరాళాలిచ్చారు.

ఏలూరు తాలూకాలో యిదొక నూతన సాంప్రదాయం

పొట్లపూడి

నెల్లూరుతాలూకా, పొట్లపూడి వాస్తవ్యులైన శ్రీ ఇందుపూరు కృష్ణారెడ్డిగారు శ్రీ లక్ష్మీకాంతమ్మను వివాహం చేసుకొన్న సందర్భంలో వధూవరు లిద్దరు పార్టీనిధికి చెరొక రు. 4 విరాళాలిచ్చారు.

పార్టీకి పెళ్ళికట్నం రు. 3,000

31—3—43 వ తేదీని మంచికలపూడి (గుంటూరు జిల్లా)లో కామ్రేడ్ బుల్లియ్యప్రసాద్ సుశీలను వివాహమాడిన సందర్భంలో కామ్రేడ్ బసవపున్నయ్య సంస్కరణ వివాహాల ప్రాముఖ్యతను గురించి ఉపన్యసించారు. కామ్రేడ్ ఉదయం స్త్రీల హక్కుల్నిగురించి ఉపన్యసించారు. ఈ వివాహసందర్భంలో కామ్రేడ్ ప్రసాద్ పార్టీ నిధికి రు. 3000 లు స్థానిక యువజన విద్యామందిరానికి రు. 15 లు. ఇచ్చారు. సుశీల యువజన విద్యామందరానికి రు. 10లు విరాళమిచ్చింది. పెండ్లికి వచ్చినవారు ఈసంస్కరణ వివాహాన్ని కొనియాడారు.

రాజమండ్రి

రాజమండ్రి 16—4—43 శ్రీ చింతం రామచంద్రరావుగారు తన కుమార్తె వివాహమహోత్సవ సందర్భమున తన అల్లుడికి 10 రూ. కట్నం చదివిస్తూ దాంతోపాటు తన అభిమాన కమ్యూనిస్టుపార్టీకి పెండ్లి సందర్భముననే రూ. 5 లు కానుకగా యిచ్చారు.

శిశుప్రదర్శనం

కృష్ణాజిల్లా మహిళా మహాసభ సందర్భంలో దివి తాలూకా నాదెళ్ళవారిపాలెంలో యీనెల 28 వ తేదీ ఉదయం 8 గంటలనుంచి శిశుప్రదర్శనం ఏర్పాటు చేయబడుతోంది.

మన దేశంలో శిశుసంరక్షణాలయాలను విరివిగా యేర్పాటు చేయటంలో ప్రభుత్వం ఏమాత్రమూ శ్రద్ధ వహింపటంలేదు. తల్లులుకూడా అనాదినుంచి వస్తున్న సాంప్రదాయాల ప్రకారమే పిల్లల్ని పోషిస్తున్నారు. కాని ఆధునిక పద్ధతులను అవలంబించటంలేదు. అందువల్ల అనేకమంది శిశువులు పుట్టుటతోనే గిట్టుటకూడా జరుగుతోంది

పిల్లలు ఆరోగ్యంగాను, బలంగానూ ఉండి కిలకిలలాడుతూ తిరింతలు కొట్టుతుంటే తల్లులకెంతో ఆనందంగా ఉంటుంది. దేశానికి కూడా ఎంతో క్షేమం ఉంది. అందువల్ల శిశుపోషణా పద్ధతులనుగూర్చి తెలియజేయుటకూ పరిశుభ్రంగానూ, బలిష్టులుగానూ, ఉండేపిల్ల లకు బహుమానాలు ఇయడానికి ఈ శిశుప్రదర్శనం ఏర్పాటు చేయబడుతోంది.

కమ్యూనిస్టుయోధుని మరణం

కడపజిల్లాలో కమ్యూనిస్టుపార్టీ స్థాపకుడు కామ్రేడ్ యన్. సంగమేశ్వరరెడ్డి, గత [illegible] 27 వ తేదీని, పుష్పగిరి పల్లెలో చనిపోయారు. 1935 నుంచి, ఈ కామ్రేడ్ పార్టీ నాయకత్వాన ప్రజాసేవచేస్తూ వచ్చారు.

ఆగస్టు 9 తర్వాత జరిగిన ఘటనలతో [illegible] సంబంధం వుందని ప్రభుత్వం వీరిని [illegible] వుంచింది. జైలు జీవితం ఈయోధుని ఆరోగ్యాన్ని పూర్తిగా [illegible]. [illegible] జనవరి 24 వ తేదీని ప్రభుత్వం వీరిని విడుదలచేసింది. కామ్రేడ్ తన ఆరోగ్యాన్ని [illegible] లేక పోయారు.

అతని కుటుంబానికి సానుభూతిని [illegible] కామ్రేడుకి జోహారులు అర్పిస్తున్నాం.

బందరు తాలూకాలో పశువులు వందలకొద్దీ చస్తున్నాయి.

బందరు తాలూకాలో పశువులకు జబ్బులు [illegible] అనేకం చచ్చిపోతున్నాయి. పశువులు చనిపోవటం మూలంగా వ్యవసాయపు పనులకు ఎంతో ఆటంకం కల్గుతోంది. వెంటనే జిల్లా పశు వైద్యశాఖవారు పశువుల దాక్షర్లను పంపి యీ జబ్బులు పోగొట్టాలి, లేకపోతే ఆహారోత్పత్తి ఎంతో [illegible] [illegible]

మునగాల ఎస్టేటులో జమీందారు అక్రమాలు

[illegible]

బెంగాల్ పార్టీ సమావేశం

[illegible]

(1) [illegible]

(2) [illegible]

కృష్ణాజిల్లా మహిళా సంఘం.

★ హిందూ 'లా' సవరణబిల్లు - అసెంబ్లీ చర్చలు

హిందూ 'లా' స్త్రీలకు న్యాయమైన హక్కులను యివ్వడంలేదనీ. వారసత్వం విషయంలోనూ, వివాహం విషయంలోనూ, విడాకుల విషయంలోనూ, స్త్రీలకు పురుషులతో సమానమైన హక్కులను యిస్తూ హిందూ 'లా'ను మార్చాలనీ, మహిళా సంఘాలు అనేక సంవత్సరాలనుంచి ఆందోళన చేస్తున్నాయి. ప్రజా ప్రతినిధులైన శ్రీ దేశముఖ్, రాధా బాయిసుబ్బరాయన్, గార్లు శాసనసభలో స్త్రీలకు వారసత్వ, వివాహ, విషయాలలో కొత్త హక్కులను యిచ్చే అనధికార బిల్లులను చాలకాలంక్రింద ప్రవేశపెట్టారు. కాని, ప్రభుత్వం, తామే 'హిందూ లా' నంతటినీ క్రోడీకరించి చేస్తామనిచెప్పి వాటిని నిరాకరించింది. తరువాత రావు కమిటీ నియమించబడింది. హిందూ 'లా'లో చేయవలసిన మార్పులను గురించి ఒక రిపోర్టు తయారు చేసింది. ఈ రిపోర్టు ననుసరించి వారసత్వం, వివాహాలకు సంబంధించిన రెండు బిల్లులను ఢిల్లీ అసెంబ్లీ, మార్చి సమావేశంలో, ఇండియా లా మెంబరు, సుల్తాన్ అహమ్మద్ ప్రవేశబెట్టాడు.

వారసత్వ హక్కులు

ఈ బిల్లులు హిందూ స్త్రీలకు కొత్తగా ఏవిధమైన హక్కులను కలుగజేస్తాయో చూదాం: (1) తండ్రి ఆస్తిలో కూతుర్నికూడ, కొడుకులున్నప్పటికీ, హక్కుదారులని గుర్తించబడింది. కాని, మహిళా సంఘాల ద్వారా మనం ఆందోళన చేస్తున్నట్లుగా, సమాన హక్కు నివ్వలేదు. కొడుకులకు ఒక్కొక్క భాగమిస్తుంది, భార్యకు ఒక భాగమిస్తుంది. కాని, కుమార్తెలకు అర్ధభాగం మాత్రమే ఇస్తుంది. (2) ఒక వ్యక్తి సంతానం లేకుండా చనిపోయినచో, భార్యకు అతని ఆస్తిపై సంపూర్ణ హక్కు వుంటుంది. (3) ఒక వ్యక్తి భార్య, బిడ్డలు, మనుమలు, లేకుండా చనిపోయినచో, తల్లి వారసురాలవుతుంది. (4) ఒక వ్యక్తి భార్య, సంతతు లేకుండాచనిపోతే, అతనిసోదరుడు, సోదరుని కుమారుడు, వరుసగా వారసులవుతారు. వారుకూడా లేనపుడే సోదరి వారసురాలవుతుంది. అనగా, సోదరికి సోదరునితోపాటు సమాన వారసత్వ హక్కు యివ్వబడటంలేదన్నమాట. (5) ఇదే విధంగా, మేనత్తకు, తండ్రి సోదరులతోపాటు సమాన వారసత్వ హక్కును యీబిల్లు యివ్వడంలేదు. స్త్రీలకుకూడ, పురుషులతోపాటు సమానఆస్తి, వారసత్వ, హక్కులు వుండాలని ఆందోళనజేసి మార్పించుకోవాలి.

వివాహం

బిల్లు రెండు రకాల వివాహాలను గుర్తించుతోంది. (1) ప్రాచీన వివాహ పద్ధతి, (2) రిజిష్టరు వివాహ పద్ధతి. ప్రస్తుతమున్న విడాకుల చట్టం రిజిష్టరు పద్ధతికి మాత్రమే వర్తించుతుంది. ఈ బిల్లు, అన్ని రకాల వివాహాలకు విడాకులు వర్తించునట్లు చేయలేదు. ఈ బిల్లువలన (1) బహు భార్యాత్వం నిషేధించబడటం చాలా అభివృద్ధికరమైన మార్పు. (2) స్త్రీ, స్వతంత్రించి వివాహమాడడానికి, ప్రాచీనపద్ధతిలో అయితే 16 యేండ్లు, రిజిష్టరు పద్ధతి అయితే 21 యేండ్లు వయస్సుండాలని నిర్ణయించబడింది. అనగా 16 యేండ్లలోపుగా అయినచో, తలిదండ్రులు బాలికకు యిష్టంగాని వానికిచ్చి కట్టవచ్చునన్నమాట. 16 యేండ్లలోపు వివాహాలను నిషేధించి, 16 ఏండ్ల వయస్సువచ్చాక, రెండు వివాహ పద్ధతులలో తన యిష్టమున్నదాని ననుసరించి, స్వతంత్రంగా వివాహమాడే హక్కు వుండాలని మనం ఆందోళన చేసి, మార్పించాల్సివుంది.

అసెంబ్లీలో సనాతనుల ఆటంకాలు

పై సంగతులనుబట్టి ఈ బిల్లులు స్త్రీలకు, పురుషులతో సమానమైన హక్కులను యివ్వడంలేదని స్పష్టమవుతోంది. కాని, ఇవి సూచించుతున్న స్వల్ప అభివృద్ధికికూడా సనాతన ఛాందసులు అసెంబ్లీలో ఆటంకాలు పెడుతున్నారు. వ్యతిరేకించిన సభ్యులందరూ, బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలన్నారు. కొన్ని సంవత్సరాలనుంచి ఈ సమస్యలపై చర్చలు జరుగుతున్నాయి, అభివృద్ధిని కోరేవారంతా, స్త్రీలకు సమాన హక్కులివ్వాలని అంగీకరించుతున్నారు. రావుకమిటీ విచారణ సమయంలో అనేక ప్రజా సంస్థలు, ముఖ్యంగా, మహిళా సంఘాలు, స్త్రీలకు పురుషులతో సమాన హక్కులిచ్చేరీతిని మార్పు చేయాలని కోరాయి. అందుచే మళ్ళీ ప్రజాభిప్రాయానికి పంపనవసరం లేదు.

ఐనా, ప్రభుత్వం బిల్లును సెలెక్టుకమిటీకి పంపింది. సెలెక్టుకమిటీనుండిబయటవద్దాక ప్రజాభిప్రాయం తీసుకోవచ్చునని చెప్పి, లా మెంబరు అభివృద్ధి నిరోధకులకు లొంగాడు.

బిజోరియా, జపాను బాంబులు పడుతుండగా యీబిల్లు అనవసరమని, జాతీయ ప్రభుత్వమే యిలాంటి సమస్యను పరిష్కరించాలని, వాదించాడు. ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించు కొని, బిల్లును అత్యంతదారుణంగా [illegible] చిన్న రస్తు [illegible] సంకుచిత వాదనను [illegible] డు. ఈ మార్పులవల్ల, ఆస్తి [illegible] ముక్కలై [illegible] దని, స్త్రీల రాజ్యం వస్తుందని, వాపోయాడు. కాని వాస్తవమేమిటి? స్త్రీలకు కొత్తగా కొలది ఆస్తి హక్కులు మాత్రమే ఏర్పడతాయి. ఇంకాపురుషునితో సమాన హోదా రాదు. అట్టిచో స్త్రీల రాజ్యం వస్తుందనడం సత్య విరుద్ధం కాదా?

కుటుంబం నాశనమైపోతుందా?

భాయి పరమానంద్, ఇవి చాల తీవ్రమైన మార్పులను సూచించుచున్నాయన్నీ, ఈ మార్పులు కావలసినవారు, యిదివరకున్న రిజిస్ట్రేషన్ పద్ధతి అనుసరించవచ్చునని, వాదించాడు. వ్యాసం మొదట్లో చెప్పినట్లు, రిజిష్టరు వివాహం 21 యేండ్లు దాటితేగాని చేసికోవీలులేదు. హిందూ సమాజంలో నూరింట 99 మందికి 16 యేండ్లలోపునే పెద్దలు పెండ్లిచేసివేస్తారు. అలాంటప్పుడు వారెవరికి రిజిష్టరు వివాహంనుంచి లాభంపొంద అవకాశంలేదుగదా? పరమానందగారు ఇంకోవాదనకూడ తెచ్చారు. మన దేశంలో 100 కి 80 వంతుల ఆస్తి వ్యవసాయ భూముల రూపంగా వుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయం. కేంద్ర ప్రభుత్వంచేసే శాసనం, అన్ని రకాల ఆస్తులకుచెందదు కాబట్టి, ఈ శాసనం కాగితం మీదనే వుండిపోతుందని వాదించాడు. ఈ శాసనంవల్ల హిందూ కుటుంబం నాశనమయిపోతుందనీ, దేశంలో హెచ్చుమంది వ్యతిరేకించుతున్నారనీ వాదించాడు.

కాని, న్యాయమైన స్త్రీల హక్కులను కేంద్ర ప్రభుత్వం గుర్తించితే, రాష్ట్ర ప్రభుత్వాలుకూడా శాసనాలు చేయునట్లు ఆందోళన చేయడానికి అవకాశం దొరుకుతుంది. స్త్రీలకు ఆస్తి హక్కు రావడం వల్ల, కుటుంబం నాశనమైపోతుందనడం అర్థం లేని వాదన. స్త్రీలకు సమానమైన హోదా లభ్యమయితే, కుటుంబ హోదా పెరుగుతుంది. తల్లికి, సోదరికి, హక్కులు కలగడంవల్ల కుటుంబం నాశన మవుతుందనడం మూర్ఖత్వం కాదా?

ఇదివరకే, కట్నాలు యివ్వవలసివచ్చి బాధపడుతున్న చిన్న ఆస్తిపరులస్థితి, యికముందు కూతుళ్ళకు భాగాలుపంచవలసివచ్చి ఇంకా దుర్భరమవుతుందని కొందరు వాదించుతున్నారు. ఇదివరకు కూతుళ్ళకు ఆస్తిపై హక్కు లేదు. ఇచ్చే కట్నాలు అల్లుళ్లు కాజేసి, తరువాత భార్యను చులకనగా చూడటంకూడ జరుగుతోంది. స్త్రీకి తండ్రి ఆస్తిలో భాగం వచ్చునప్పుడు, కట్నాలబేరం క్రమంగా నశించిపోతుంది. తండ్రినుంచి వచ్చిన ఆస్తి స్త్రీకే వుంటుంది. మామగా రిచ్చిన కట్నం మ్రింగివేసిన భర్తచే యీసడించ బడటం జరుగదు. కట్నాలు యిచ్చినప్పుడు జరుగుతున్నట్లుగా, "డబ్బు పోయి శనిపట్టడం" జరుగదు. ఎవరి ఆస్తికి వారే హక్కుదారులుగా వుండి ఒండొరులను గౌరవించుకొంటారు.

బిల్లులకు కాంగ్రెసు వ్యతిరేకమా?

శ్రీ నీలకంఠ దాసు గారు, దేశంలో స్త్రీలు, పెద్ద మనుష్యులు, యీ బిల్లును వ్యతిరేకించుతారనీ, హిందూమహిళాసభ కార్యదర్శి జానకి జోషియొక్క అభిప్రాయాలను ఉదహరించాడు. ఈ సనాతన దురభిమానుల పేరుచెప్పి, స్త్రీలువ్యతిరేకించుతారని చెప్పడం, తమ సంకుచిత భావాలను ప్రజలందరికి అంటగట్టడమేగాని మరేమీకాదు. కొందరు సభ్యులు, యీ బిల్లులకు కాంగ్రెసు అంగీకరించదనే వాదన తెచ్చారు. ఇది సత్య దూరమైన విషయం. 1931 లో, కరాచి కాంగ్రెసులో, ఆమోదించబడిన ప్రధాన హక్కుల తీర్మానంలో స్త్రీ పురుషులకు సమాన హోదా వుండాలని స్పష్టంగా అంగీకరించబడింది. అసెంబ్లీలో బిల్లును నిరోధించినవారు హిందూ మహాసభవారే. జాతీయైక్యతకు ఆటంకంగా వున్నవారే, స్త్రీల హక్కులను కూడ నిరోధించు[illegible] రనేసంగతి గమనించాలి. శాసనసభకు స్త్రీల [illegible] వాదించడానికి రేణుకా రే పిలువబడింది. [illegible] వ్యతిరేకుల కుంటివాదనలన్నింటికి చక్కగా [illegible] చెప్పింది. దేశమంతటినుండి మహిళలు [illegible] కోరుతూ సూచనలు చేస్తారని తెలిపింది. కృష్ణా[illegible] మహిళా సంఘం, స్త్రీల సంతకాలతో పంపిన [illegible] జర్లలోని కోర్కెలతో ఏకీభవించే [illegible] హరించింది. ఇంకా తీవ్రమైన మార్పులు [illegible] స్త్రీకి పురుషునితో సమానమైన హోదా [illegible] కోరుతూ దేశం మూలమూలలనుండి అభిప్రా[illegible] వచ్చాయని స్పష్టపరచింది. అనేక సంవత్సరాల నుండి జరుగుతున్న ఆందోళన ఫలితంగా, ప్రజాభిప్రాయం మార్పులకు సుముఖంగా వుందని చెప్పింది. జవహర్‌లాల్ అధ్యర్యాన జరిగిన నేషనల్ ప్లానింగ్ కమిటీ తీర్మానాలను ఉదహరించి, పురుషులతో సమాన హక్కులు స్త్రీల కుండాలనే విషయం అంగీకరించబడిందని తేటతెల్లం చేసింది.

ఆందోళన అవసరం

ఈ చర్చలనుబట్టి చూస్తే తేలేదేమిటి? అభివృద్ధి నిరోధకులైన ఛాందసులు, యీ బిల్లులు సూచి[illegible] స్వల్ప హక్కులను నిరోధించుతున్నారు. బిల్లులను ఇంకా సంకుచితపరచడానికి, త్వరగా శాసనం కాకుండా వుండడానికి, విశ్వ ప్రయత్నాలు చేస్తారు. అందుచే సోదరీమణులంతా ముందుకొచ్చి, [illegible] న్యాయమయిన హక్కులకొరకు ఆందోళనచేయాలి.

(1) ఈ బిల్లులను ఇంకా సంకుచిత పరచకుండా వుంటానికి, ఇపుడున్న లోపాలను తొలగించి స్త్రీలకు పురుషులతో సమానమైనహక్కులు ఇవ్వాలనీ, మహిళలందరము ఆందోళనచెయ్యాలి. ఇందుకు అభివృద్ధిని కోరే పురుషుల సహాయ, సహకారాలను పొందాలి.

(2) సెలెక్టు కమిటీ చర్చించుతూ వుండగానే, చేయవలసిన మార్పులను గురించి మహజర్లపై వేలకొలది సోదరీమణులచే సంతకాలు చేయించాలి. ఈ విషయమై కృష్ణాజిల్లా మహిళాసంఘం నమూనామహజరు తయారుచేసింది. వాటిని పూర్తిచేసిపంపాలి.

(3) స్త్రీల ఉన్నతికోరే మహిళా సంఘాలన్నీ, నిర్మాణయుక్తంగా యిప్పటినుండి కలసి పనిచేయాలి.

(4) బిల్లులు అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు, స్త్రీల అభివృద్ధినికోరే సభ్యులందరూ హాజరయ్యేట్లు చూడాలి.

(5) ఈ బిల్లులు ఈ ఏడాదిలోపలనే చట్టాలయి, అమలులోకి వచ్చునట్లుగా ఆందోళన చేయాలి.

(6) రాష్ట్ర ప్రభుత్వాలు వీనికి అనుగుణ్యమైన చట్టాలనుచేసి అమలు జరపాలని ప్రచారంచెయ్యాలి.

సోదరీమణులంతా ద్విగుణీకృతోత్సాహంతో పని జేస్తే, న్యాయమైన మన హక్కులను సంపాదించగల్గుతాము. పురుషులతో సమానమైన గౌరవ ప్రతిష్ఠలనుసంపాదించగల్గుతాము. ఈవిషయంలో, భారత స్వాతంత్ర్యానికి కృషిజేసే దేశభక్తుల సహకారాన్ని మనం తప్పక పొందగల్గుతాము. ఏమంటే, ప్రజలలో సగమైనమహిళలు, ఆత్మవిశ్వాసం, చైతన్యం, పొందినచో, భారత స్వాతంత్ర్య పోరాటం మరింత జయప్రదంగా నడుపగల్గుతామని వారు గుర్తించుతారు. కావలసిందల్లా, మహిళల మందరం దృఢనిశ్చయంతో పని చేయడమే. అలా పనిచేస్తే, మనం తప్పక జయించితీరుతాము.

కామ్రేడ్
మానికొండ సూర్యావతి

"వారికి కమ్యూనిస్టు పార్టీ అంటే ప్రాణం"

కృష్ణా జిల్లాయందలి ఒక గ్రామంలో కొందరు కామ్రేడ్లు వ్యవసాయ కూలీలలో సభ్యులను చేర్పించుటకు ది 8-4-43 న వెళ్ళి సభ్యులను చేర్పించుతూ ఒకరి యింటికి వెళ్ళారు. అపుడు ఆ యింటిలోనుండి ఎంతో వుత్సాహంతో ఒక అమ్మాయి బైటకు వచ్చి ఈ క్రిందివిధంగా చెప్పింది:

"బాబూ! మీరు చేసేపని చాల బాగావుంది. ఈ సమయంలో నా భర్తగారు ఉన్నట్లయితే మీకెంతో వుత్సాహంతో సాయం చేసేవారు. అసలు మీరు రాకుండానే యీ పని పూర్తిచేసిపెట్టేవారు. వారికి కమ్యూనిస్టుపార్టీ అంటే ప్రాణం. నాకుకూడ కమ్యూనిస్టు పార్టీ అంటే అభిమానం. నేను ప్రతివారం తప్పకుండా "ప్రజాశక్తి" పేపరు చదువుతాను. ఇంకా మన పార్టీకి సంబంధించిన పుస్తకాలు చదువుతుంటాను. నా భర్త "ప్రజాశక్తి" పేపరు చేతితో పుచ్చుకొని ఫొటోకూడ తీయించుకున్నారు, చూడండి," అంటూ ఆ ఫొటో చూపించింది. "ఆయనగారు స్కూలుఫైనలు వరకు చదువుకున్నారు. నేను ఫోర్తుఫారము వరకు చదువుకొన్నాను. ఆయన ట్రైనింగు కూడా పూర్తిచేశారు. నేను పూర్తిచేయలేదు. ఆయన మిషన్‌లో ఉద్యోగంచేస్తూ ఎపుడూ పాస్టర్లతో రష్యా ప్రభుత్వం మంచిది, కూలీల రాజ్యం. అంటూ వాదించుచుండేవారు. బ్రిటిషు పరిపాలనా విధానాన్ని విమర్శిస్తూండేవారు. ఈ కారణంవల్ల ఉద్యోగం ఊడింది. జీవనం గడుపుకొనుట దుర్లభమైంది. ఈ ఆకలిబాధ నివారణకు, ఏ విధంగానైనా రష్యాకు, మన ప్రజాయుద్ధానికి, సాయంచేయాలనే వుద్దేశంతో, పొట్ట చేత్తోబట్టుకొని నెలరోజుల క్రితమే మిలిటరీలో చేరినారు. నన్ను "ప్రజాశక్తి" తప్పకుండా చదువుమని కూడా వ్రాశారు." అని చెప్పింది. చివరి కామె గారు తనకు పార్టీలో పనిచేయాలనే వుత్సాహంవుందనియూ, ఆవిధంగా చేయుటకు సిద్ధంగా వున్నాననియు చెప్పింది.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet Bezwada

END OF ISSUE